

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 05 జూలై 2025 పేజీలు : 04


# మత్స్యకారుల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం- మంత్రి సవిత



చేప పిల్లలను రిజర్వాయర్ లో నికి వదులుతున్న మంత్రి సవిత

**పెనుకొండ జులై 4 ప్రభాతవార్త**

మత్స్యకారుల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం మని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జోలి శాఖ మంత్రి సవిత తెలిపారు. మండలంలోని గొల్లపల్లి రిజర్వాయర్ లోకి శుక్రవారం 20 లక్షల చేప పిల్లలను వదిలారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మత్స్యకారులు కుటుంబీకుల జీవనోపాధి కి అండగా కూటమి ప్రభుత్వం ఉందన్నారు.గత వైసీపీ ప్రభుత్వం మత్స్యకారుల వృత్తి పట్ల నిర్లక్ష్యం చేసిందని,చేపలు పట్టే వలలు, చిన్నపాటి పడవలు, ఇతర పనిముట్లను రాయితీ కింద వైసీపీ ప్రభుత్వం అందజేయలేదన్నారు.కూటమి ప్రభుత్వం జాలర్ల ను ఆదుకుంటుందని,గత టీడీపీ హయాంలో మత్స్యకారులు కు ఆదరణ పథకం కింద పనిముట్లు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు దక్కుతుందన్నారు.కూటమి ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు. అనంతరం ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని గొల్లపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. పెన్షన్ల పెంపు తల్లికి వందనం, గ్యాస్ రాయితీ మత్స్యకారులు సేవ లో వంటి సంక్షేమ కార్యక్రమాలు సీసీ రోడ్ల నిర్మాణం రోడ్ల ఆధునికరణ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఉపాధి, అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టమని,అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా డోర్ టు డోర్ ప్రచారకార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికలలో హామీ ఇచ్చాం బిటిపి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ కాలువ నిర్మాణానికి శ్రీకారం

**- కళ్యాణదుర్గం 114 చెరువులకు రెండేళ్లలో సాగునీరు అందిస్తాం - ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం - కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**







వివిధ శాఖల అధికారులతో కళ్యాణదుర్గం అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే , సమావేశంలో ప్రసంగిస్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, జూలై 4 ప్రభాతవార్త :**

ఎన్నికల సమయంలో కళ్యాణదుర్గం ప్రాంత రైతుల జీవనాడి కొందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించి కళ్యాణదుర్గంలో కరువుకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఇచ్చిన హామీ మేరకు ఈనెల 5వ తేదీ శనివారం బిటిపి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ కాలువల నిర్మాణం పనులకు శ్రీకారం చుడుతున్నామని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం ప్రజా వేదికలు కళ్యాణదుర్గం అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణదుర్గం ప్రాంత రైతులు, ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న బీటీపీ కాలువ పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, సీఎం ఆదేశాలతో ఆర్థికశాఖ మంత్రి పయ్యావులకేశవ్, ప్రభుత్వవిప్ కాలువ శ్రీనివాసులు, ఎంపీ అంబికాలక్ష్మీనారాయణతో కలసి బ్రహ్మసముద్రం మండలం పొబ్బర్లపల్లి గ్రామ సమీపంలో శనివారం సాయంత్రం 4.00 గంటలకు కాలువల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకారం తెలిపిందని, విడతల వారిగా నగదు రైతుల ఖాతలకు జమ అవుతాయన్నారు. రైతులు కాలువ తవ్వడానికి సంతోషంగా ఒప్పుకుంటున్నారని, కళ్యాణదుర్గం ప్రాంతంలో 90 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారన్న విషయాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళడంతో పనులు ప్రారంభించాలని ఆదేశించారన్నారు. గత పాలకులు ఐదేళ్లు కేవలం ప్రకటనలతో ప్రజలను మభ్య పెట్టాలని, పరిహారం ఇవ్వకుండా, పనులు చేయకుండా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చొరవతో బీటీపీ కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించే బృహత్తర పథకాన్ని 20 నెలల్లో పూర్తి చేసి నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీళ్ల తీసుకువస్థామన్నారు. సుపరి పాలనలో తొలి ఏడాది పురష్కరించుకొని గ్రామాల్లోకి వెళ్తుంటే ఎంతో సంతోషంతో మహిళలు, ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.

పీ4 విధానం ద్వారా నియోజకవర్గంలో 10 వేల కుటుంబాలను అధికారులు గుర్తించారని అందులో సుమారు 2వేల కుటుంబాలను నిరుపేదలుగా గుర్తించామన్నారు. వారిని పీ4 విధానంలో దాతలను తీసుకువచ్చి బంగారు కుటుంబంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. జిల్లాలో మన నియోజకవర్గమే పీ4 విధానంలో ఎక్కువ మందికి మంచి స్థాయిని కల్పించినందుకు అధికారులు కూడా కృషి చేస్తున్నారన్నారు. అవినీతికి తావులేకుండా అభివృద్ధి కోసం ముందుకు సాగుతామని, అందరి సహాయ సహకారంతో అభివృద్ధి, సంక్షేమాన్ని అమలు చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కస్తూరిబా విద్యార్థులకు ఫుడ్ పాయిజన్

**- కలుషిత ఆహారంతో విద్యార్థులకు అస్వస్థత - వైద్య పరీక్షలు చేయించిన అధికారులు**

**- సమాచారం ఇవ్వకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన - విద్యార్థులను పరామర్శించిన మాజీ మంత్రి ఉషశ్రీచరణ్**





విద్యార్థినీయులుతో ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుంటున్న మంత్రి సవిత, పాఠశాల ముందు ఆందోళన చేస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షురాలు

**గోరంట్ల / పెనుకొండ, జులై 4 ప్రభాతవార్త**

సోమందేపల్లి మండలంలోని పాపిరెడ్డిపల్లి గ్రామం వద్ద వున్న కెజిబివి పాఠశాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. కెజిబివి పాఠశాలలో 265 మంది విద్యార్థులు చదువుతున్నారు. గురువారం మధ్యాహ్నం విద్యార్థులు భోజనం చేసిన తర్వాత ఐరన్ టాబ్లెట్లు వేసుకున్నారని, సాయంత్రం పలువురు విద్యార్థులు వాంతులు చేసుకోవడంతో అస్వస్థతకు గురయ్యారని మరికొందరు విద్యార్థులు జ్వరంతో బాధపడుతూ వుండడంతో పరిస్థితి గమనించిన కెజిబివి ప్రత్యేక అధికారి అనిత వారిని హుటాహుటిన ప్రభుత్వాసుపత్రులకు తీసుకెళ్లి చికిత్సలు చేయించారు. అయితే తిరిగి వచ్చిన విద్యార్థులు రాత్రి మరోసారి వాంతులు చేసుకోవడంతో మరోసారి అస్వస్థతకు గురయ్యారు. ఉదయాన్నే విద్యార్థినుల పరిస్థితి అలాగే వుండడంతో వెంటనే విషయాన్ని మండల వైద్యాధికారి ఓంకార్‌కు సమాచారం ఇవ్వడంతో ఆయన హుటాహుటిన సిబ్బందితో కలిసి వాంతులు చేసుకొన్న 19 మంది, జ్వరంతో బాధపడుతున్న 14 మంది విద్యార్థినిలను పరీక్షించి చికిత్సలు నిర్వహించారు. పరిస్థితి గమనించిన మండల విద్యాధికారి ఆంజనేయులునాయక్ ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మంత్రి సవిత విద్యార్థులు కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు పెనుకొండ ఆర్డీఓ ఆనంద్‌కుమార్ జిల్లా ఉపవైద్యాధికారి మంజువాణిలు అక్కడికి చేరుకుని పరిస్థితిని గమనించారు. అస్వస్థతకు గల కారణాలను ప్రత్యేక అధికారి అనితను తెలుసుకున్నారు. ఈ విషయం విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియడంతో వారు హుటాహుటిన పాఠశాల వద్దకు చేరుకొని ఆందోళన చెందారు. అయితే లోపల విద్యార్థులకు వైద్య పరీక్షలు జరుగుతున్నాయని లోనికి వెళితే ఇన్ఫెక్షన్ అయ్యే అవకాశం వుందని చెప్పి వారిని అక్కడ వుంచడంతో వారు చాలాసేపు ఆందోళన చెందారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**విద్యార్థులను పరామర్శించిన వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ :**

విషయం తెలుసుకున్న సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం సమన్వయ కర్త ఉషశ్రీచరణ్ అక్కడకు చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల పరిస్థితిని గమనించారు. విద్యార్థినులు నీరసంగా వుండడంతో వైద్యాధికారి ఓంకార్‌ను పిలిచి వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు అందించాలని చాలా నీరసంగా వున్నారని చెప్పడంతో ఇప్పటికే వైద్య పరీక్షలు చేశామని ఒక గంట తరువాత వారి పరిస్థితి అలాగా వుంటే తప్పక తరలిస్తామని చెప్పారు. అయితే విద్యార్థుల పరిస్థితి చూసిన ఉషశ్రీచరణ్ మాత్రం వెంటనే వారికి మంచి వైద్యం అందించాలని అక్కడే వున్న జిల్లా వైద్యాధికారికి చెప్పారు. ఇదే విషయంపై మాట్లాడుతుండగా అక్కడకు వచ్చిన పెనుకొండ సిఐ రాఘవన్ అందరూ బయటకు వెళ్లాలని, పిల్లలకు ఇబ్బంది లేకుండా దయచేసి సహకరించాలని, వైద్య పరీక్షలు జరుగుతుండడంతో పెద్దఎత్తున లోనికి వస్తే విద్యార్థులు ఇబ్బందులకు గురవతారని సహకరించాలని వారిని కోరారు. మంత్రి వస్తున్నారని బయటకు వెళ్లాలని ఉషశ్రీచరణ్‌కు తెలిపారు. వైద్యులు అవసరమైతే విద్యార్థులను తప్పక ఆసుపత్రికి పంపిస్తారని మీరు బయటకు వెళ్లాలని చెప్పడంతో ఆగ్రహం చెందిన ఉషశ్రీచరణ్ మండల వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పాఠశాల ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థినుల ఆరోగ్యం బాగా లేకపోయినా వారికి వైద్య పరీక్షలు అందించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వారికి ఏదైనా జరిగితే అందుకు అందరు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. మంత్రి వచ్చేంతవరకు విద్యార్థులను ఆసుపత్రికి పంపమని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పాఠశాలలో రాజకీయాలు అవసరం లేదని ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతసేపైన ఆమె కదలకపోవడంతో ఆసుపత్రికి తరలించడానికి వచ్చిన అంబులెన్స్‌కు దారి వదలకపోవడంతో అక్కడే వున్న కొందరు టిడిపినాయకులు వైసిపినాయకులతో వాదోపవాదానికి దిగారు. పిల్లల విషయంలో రాజీపడే ప్రసక్తి లేదని వైసిపి నాయకులకు సూచించారు. ఇక్కడ ఆందోళన చేయాల్సిన అవసరం లేదని టిడిపి నాయకులు చెప్పడంతో ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది. దీంతో విషయం చేయి దాటిపోతుందని భావించిన పోలీసులు వెంటనే అక్కడ నుండి ఉషశ్రీచరణ్‌తో పాటు వైసిపి నాయకులను పంపించి వేశారు. పరిస్థితి మెరుగవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అనారోగ్యంగా వున్న పలువురు విద్యార్థులను మాత్రం అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. పిల్లలు ఆరోగ్యం బాగా లేకపోతే ఆసుపత్రి వద్ద రాజకీయాలు ఏంటని విద్యార్థుల తల్లిదండ్రులు నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పన్ను ఎగవేతదారులను కట్టడి చేయాలి

**-రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

**-కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రులతో కూడిన కమిటీ వర్చువల్ సమావేశంలో పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్**







మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్, వర్చువల్ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం కలెక్టరేట్, జులై 4 ప్రభాతవార్త**

దేశవ్యాప్తంగా వస్తున్న జిఎస్‌టి పన్నుల సరళిని పరిశీలించడానికి ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ శుక్రవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. గోవా ముఖ్యమంత్రి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో సభ్యులుగా ఉన్న రాష్ట్రఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అనంతపురం కలెక్టరేట్‌లోనిఎన్ఐసి భవనం నుండి వీడియోకాన్ఫరెన్స్‌ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈకమిటీలో సభ్యులుగా గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ పి. సావంత్ కన్వీనర్‌గా వున్నారు. సభ్యులుగా బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్‌చౌదరి, చత్తీస్‌గడ్ ఆర్థిక మంత్రి ఓంప్రకాష్‌చౌదరి, గుజరాత్ ఆర్థిక మరియు ఇంధన శాఖ మంత్రి కనుభాయ్‌దేశాయ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్‌పవార్, పంజాబ్ ఆర్థిక మంత్రి హర్పాల్ సింగ్ చీమా, తమిళనాడు ఆర్థిక మరియు మానవ వనరుల నిర్వహణ మంత్రి తంగం తెన్నరసు, తెలంగాణ ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కఉన్నారు. సదరు సమావేశంలో ఎస్‌జిఎస్‌టి, ఐజిఎస్‌టి పన్ను చెల్లింపులపై, జిఎస్‌టి పన్ను ఎగవేత దారుల గుర్తింపు, వాటి కట్టడికి తీసుకోవాల్సిన చర్యలు, మరింత మెరుగ్గా జిఎస్‌టి వసూళ్ల చేయుటకు, పన్ను లీకేజీలు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై, వివిధ రాష్ట్రాలు అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్ తదితర అంశాలపై కమిటీ చర్చించడం జరిగింది. వే బిల్లులు, వాహన్, ఫాస్టగ్ తదితర అంశాలపై చర్చించడం జరిగింది.. డేటా అనలిటిక్స్ ద్వారా, జిఎస్‌టి డేటాను అనాలిసిస్ చేయడం ద్వారా తీసుకోవాల్సిన చర్యలపై కూలంకషంగా చర్చించడం జరిగింది. పంజాబ్, ఛత్తీస్ ఘడ్, బీహార్, గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఆయా రాష్ట్రాలు జిఎస్‌టి పన్నుల వసూలుకు, పన్ను ఎగవేతకు పాల్పడే వారిపై నిబంధనల మేరకు తీసుకుంటున్న చర్యలపై, ఇన్నోవేటివ్ చర్యలపై చర్చించడం జరిగింది. జిఎస్‌టి అమలులో ఆంధ్రప్రదేశ్‌లో చేపడుతున్న పలు చర్యలపై, బెస్ట్ ప్రాక్టీసెస్ పై వివరించడం జరిగింది. ఎ.ఐ ఎనేబుల్డ్ యాప్ జిఎస్‌టి అధికారులకు ఎంతగానో ఉపయోగ పడుతోందని, ఆటోమేటెడ్ వెరిఫికేషన్ ద్వారా 37 జిఎస్‌టి రిటర్న్లు క్షణాల్లో డౌన్లోడ్ చేసుకోవచ్చని, జ్ఞాన క్షేత్రం అనే కాంప్రహెన్సివ్ డిజిటల్ ప్లాట్ఫారం ద్వారా జిఎస్‌టి వివరాలు, స్టాండర్డ్ ఆపరేటింగ్ సిస్టమ్, బెస్ట్ ప్రాక్టీసెస్ అందుబాటులో ఎంతగానో ఉపయోగకరంగా ఉన్నదని, అనలిటిక్స్, ఎన్ఫోర్స్మెంట్ తదితర అంశాలను కమిటీకి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఈ సమీక్ష ఎంతో ఫలవంతంగా జరిగిందని, పలు రాష్ట్రాలు అమలు చేస్తున్న డేటా అనలిటిక్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విధానాలు పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున తాను కోరుకునేది ఏమంటే జిఎస్‌టి డేటా యాక్సెస్ అన్ని రాష్ట్రాల ఇంట్రా స్టేట్ అండ్ ఇంటర్ స్టేట్ స్థాయిలోని సమాచారం లైవ్‌గా యాక్సెస్ అందుబాటులో వుంటే పన్ను ఎగవేతదారులను కట్టడి చేయడానికి, బెస్ట్ ప్రాక్టీసెస్ అమలుకు ఇంటర్ డిపార్ట్మెంటల్ అనుసంధానం చేస్తూ లైవ్ సమాచారం అందుబాటులో వుండేలా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో చేస్తే ఎంతగానో ఉపయోగకరంగా వుంటుందని పటిష్ఠమైన వ్యవస్థ ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

# అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయండి.

**- ప్రజల సంతృప్తిలో మీరు భాగస్వాములు కండి - పేదలకు శ్రీమంతుల నుండి సాయం అందేలా చేయండి.**

**- అధికార యంత్రాంగాన్ని ఆదేశించిన శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు**

**రాయదుర్గం జూలై 4 ప్రభాతవార్త**

రాయదుర్గం నియోజకవర్గం 2047 నాటికి ఏ విధంగా ఉండాలన్న దానిపై స్పష్టమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికార యంత్రాంగాన్ని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆదేశించారు. రాయదుర్గం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జరిగిన నియోజకవర్గ విజన్ ప్రణాళికపై అధికారులతో చర్చించారు. ప్రజలను పేదరికం నుండి అభివృద్ధివైపు తీసుకెళ్లడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించడానికి వీలుగా హౌస్ హోల్డ్ మ్యాపింగ్ సిద్ధం చేశారన్నారు. అయితే ఇందులో కొన్ని పొరపాట్లు, సాంకేతిక కారణాలతో అక్కడక్కడ అర్హులకు ప్రయోజనం అందడం లేదన్నారు. తన క్షేత్రస్థాయి పర్యటనలో లబ్ధిదారుల నుంచి ఎదురైన అనుభవాలను ఆయన ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అర్హులై ఉన్నప్పటికీ కొందరికి ప్రభుత్వం ఇస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, పింఛన్ తదితరాలు అందడం లేదని ఆందోళన వ్యక్తపరిచారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు తప్పకుండా అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని సూచించారు. సాంకేతిక కారణాలతో ఎవరైతే ఇలాంటి వాటికి దూరమవుతున్నారో వారిని మొదట గుర్తించాలన్నారు. ఆ తరువాత లబ్ధిదారుల వారిగా పరిష్కార మార్గం ఏమిటో తెలుసుకొని సమగ్ర వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఇలాంటి సాంకేతిక సమస్యలు హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లో అక్కడక్కడ ఉన్నట్టు గుర్తించడం జరిగిందన్నారు. వీటిని సరిచేయడానికి మరోసారి హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లో సవరణలు చేయటానికి వీలుగా అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం నుండి అనుమతి రాగానే నిర్దేశించిన సమయంలోపు వాటిని సరిదిద్దేలా ముందే వివరాలు నమోదు చేసి పెట్టుకోవాలన్నారు. గడువు ముగిసేలోగా అన్నీ వివరాలు పూర్తిస్థాయిలో నమోదు చేయాలని, ఆ తర్వాత ఒక లబ్ధిదారుడు కూడా తనకు ఫలానా సంక్షేమ పథకం అందలేదని ఫిర్యాదు చేయటానికి వీలులేదని స్పష్టం చేశారు. పి ఫోర్ విధానం ద్వారా పేదలకు చేయూతనివ్వండి. సమాజంలో పేదలు, నిరుపేదలను ఆదుకోవడానికి ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలతో పాటు ధనవంతులు, స్థితిమంతుల ద్వారా అవసరమైన సహాయాన్ని అందించేలా పి4 విధానాన్ని ప్రభుత్వం రూపొందించిందనీ అన్నారు. వెనుకబాటు తనంతో ఇబ్బంది పడుతున్న వారెవరు..? వారికి ఏవిధమైన సాయం అవసరమో గుర్తించాలన్నారు. పేదలకు సాయం చేయాలన్న గుణం ఉన్న ధనవంతుల ద్వారా వారికి అవసరమైన చేయూత అందేలా చూడాలన్నారు. ఒక్కో దాతకు కొన్ని పేద కుటుంబాలను అప్పగించాలని సూచించారు. రాయదుర్గం నియోజకవర్గం వెనకబడ్డ ప్రాంతమైన సాయం చేసే గుణంలో ఇతర నియోజకవర్గాలతో ఏమాత్రం తీసిపోదని రుజువు చేయాలన్నారు. ఎదుటివారి సంతృప్తిలో తమ సంతోషాన్ని చూసుకోగలిగిన వారు నిజమైన ఆనందాన్ని అనుభవిస్తారని తెలియచేశారు.

# వాణిజ్య పన్నుల శాఖలో బదిలీల గందరగోళం...!

**- అధికారులకు మొదటి మూడేళ్లు సర్వీసు - తర్వాత జీరో సర్వీసు కింద దరఖాస్తు చేయాలని నిబంధన**

**- ఏసీటీవో సహా క్రింద స్థాయి ఉద్యోగులకు ఐదేళ్లు సర్వీసు - ముగిసిన బదిలీల దరఖాస్తు గడువు**

**అనంతపురం న్యూటౌన్, జూలై 4 ప్రభాతవార్త**

.ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలు ఇప్పటికే ముగిశాయి. కానీ వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల బదిలీల్లో మాత్రం గందరగోళం నెలకొంది. మొదట ఏసీటీవో సహా క్రింద స్థాయి ఉద్యోగులకు ఐదేళ్లు సర్వీసు నిబంధన. డీసీటీవో సహా పై స్థాయి అధికారులకు మూడేళ్ల సర్వీసు పూర్తి అయితే ఖచ్చితంగా బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం నిబంధన పెట్టింది. ఆ తర్వాత డీసీటీవో సహా పై స్థాయి అధికారలు జీరో సర్వీసు కింద బదిలీ కోసం ఖచ్చితంగా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం కొత్తగా నిబంధన పెట్టడంతో గందరగోళానికి గురైయ్యారు.

అనంతపురం డివిజన్ వాణిజ్య పన్నుల శాఖలో అనంతపురం సర్కిల్-1, అనంతపురం సర్కిల్-2, కళ్యాణదుర్గం సర్కిల్, తాడిపత్రి సర్కిల్, గుంతకల్లు సర్కిల్, ధర్మవరం సర్కిల్, హిందూపురం సర్కిల్‌లో అటెండర్లు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, ఏసీటీవోలు, డీసీటీవోలు, సీటీవోలు, డీసీ, జేసీ ఇలా దాదాపు 150 మందికి పైగా పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్య పన్నుల శాఖ మినహా మిగిలిన అన్ని శాఖల ఉద్యోగుల సాధారణ బదిలీలను జూన్ 9వ తేదీ నాటికి పూర్తి చేసింది. ఆ తర్వాత వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల బదిలీలను అదే నెల 20వ తేదీ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం అదే నెల 6న జీవోను విడుదల చేసింది. ఒకే చోట ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులు జూన్ 20వ తేదీ లోపు బదిలీలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం జీవోలో పేర్కొంది. డీసీటీవో పై స్థాయి అధికారులు మూడేళ్లు సర్వీసు పూర్తి అయితే బదిలీలకు దరఖాస్తు చేసుకోవాలని జీవోలో నిబంధన పెట్టింది. ఆ తర్వాత డీసీటీవో సహా పై స్థాయి అధికారులు జీరో సర్వీసుతో బదిలీలకు దరఖాస్తు చేసుకోవాలనే ప్రత్యేక నిబంధనతో దరఖాస్తు గడువును జూన్ 30వ తేదీకి పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తర్వాత కూడా ప్రభుత్వం దరఖాస్తు గడువును ఈనెల 4వ తేదీ వరకు పొడిగించింది. ఇలా అధికారుల బదిలీలకు మొదట ఒక నిబంధన, రెండో సారి మరొక నిబంధన పెట్టి దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు గందరగోళానికి గురవుతున్నారు. ప్రస్తుతం జీరో సర్వీసుతో అధికారులు తప్పనిసరిగా బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవాల్సి వుంది. అందులో చాలా మంది యూనియన్లలో ఉండటం వలన కేవలం కొందరు ఉద్యోగులు, అధికారులు మాత్రమే బదిలీ అయ్యే అవకాశాలున్నాయి. బదిలీ దరఖాస్తు గడువును పొడిగించాలని కొందరు నాయకులు ప్రభుత్వాన్ని కోరినప్పటికీ ప్రభుత్వం నుండి స్పందన రాలేదని తెలిసింది. అందువలన ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు, జీరో సర్వీసు కింద దరఖాస్తు చేసుకున్న అధికారులకు శనివారం రాత్రి లోపు బదిలీ ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉందని సమాచారం.





# అల్లూరి జీవితం ఆదర్శప్రాయం జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్..

**పుట్టపర్తి(కలెక్టరేట్), జూలై 04, ప్రభాతవార్త**

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జీవితం అందరికి ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్వో విజయసారధి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు జీవితం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. మన్యం ప్రాంతంలోని గిరిజనుల బాధలను దగ్గరగా గమనించి, తెల్లదొరల దమన రాజకీయానికి వ్యతిరేకంగా గళమెత్తిన అల్లూరి సీతారామ రాజు, ప్రజల్లో చైతన్యం నింపి, వారికి ధైర్యసాహసాలను కలిగించి పోరాట మార్గాలు నేర్పించారన్నారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అన్నారు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొని వీర మరణం పొందిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఆయన త్యాగం భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోయిందని కలెక్టర్ అన్నారు. అంతకుముందు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి కలెక్టర్, డిఆర్వో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు సూర్య నారాయణ రెడ్డి, రామసుబ్బయ్య, కలెక్టరేట్ ఏవో వెంకట నారాయణ, పర్యాటక శాఖ మేనేజర్ ప్రతాప్, కలెక్టరేట్ సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

## టిడిపి నుంచి వైసీపీలో చేరిక

**హిందూపురం టౌన్ జులై 04 ప్రభాతవార్త**

హిందూపురం మండలం బాలంపల్లి పంచాయతీకి చెందిన పలువురు టిడిపి కార్యకర్తలు శుక్రవారం హిందూపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నేత వేణురెడ్డి సమక్షంలో గుడ్డప్ప, బాబన్న, గంగాధర్, నవనీత్, హరీష్, మద్దిలేటి, నవీన్ కుమార్ రెడ్డి, ఈశ్వర్ తదితరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వేణు రెడ్డి పార్టీలకు చేరిన వారికి కండువా వేసి ఆహ్వానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు కృషి చేయాలని వేణు రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లింలతో వేణుగోపాల్ రెడ్డి సమావేశం

**హిందూపురం టౌన్ జులై 04 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలోని ఆజాద్ నగర్ కు చెందిన ముత్తవల్లి కలీముల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్ జబీఉల్లా, నివాసంలో శుక్రవారం హిందూపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కొండూరు వేణుగోపాల్ రెడ్డి మైనారిటీలతో సమావేశం నిర్వహించారు. అనంతరం మైనారిటీ నాయకులను వేణుగోపాల్ రెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర సహాయక కార్యదర్శి కోటిపి హనుమంత రెడ్డి, కొల్లకుంట ఆనంద్ రెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షుడు సీఎన్పీ నాగరాజు, మాజీ కౌన్సిలర్ నాగభూషణ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మైనారిటీ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై అవగాహన

**హిందూపురం జులై 04 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని కొట్నూరులో ఉన్న లోటస్ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం అఖిలభారత చిన్న పిల్లల వైద్యుల ఆధ్వర్యంలో సంకల్ప సంపూర్ణ స్వాస్య పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కేశవులు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహారాలువంటి ముఖ్యమైన విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల వైద్యులు రామచంద్రరావు, పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## బదిలీ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**కంబదూరు, జూలై 04, ప్రభాతవార్త**



బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

కంబదూరు మండల పరిషత్ కార్యాలయం సమీపంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యారాలు జయలక్ష్మి, ఉపాధ్యాయుడు హనుమంత రాయుడు బదిలీపై వెళ్లడంతో పాఠశాల సిబ్బంది శుక్రవారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి వారిని పూలు మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారికి ఘన వీడ్కోలు పలికారు .ఈ సందర్భంగా పలువు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో వారు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్దేశ్వర, సీనియర్ నాయకులు ఎర్రిస్వామి, ఉపాధ్యాయ సంఘాల నేతలు నారాయణ,ఆనందరాజు పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మి, లక్ష్మీదేవి,అనిల్,ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లలితమ్మ, సలీం,సుధాకర్,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎర్రబాడ్జీలతో నిరసన

**కళ్యాణదుర్గం రూరల్ జూలై 4 ప్రభాతవార్త**



ఎర్ర బాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఆర్టీసీ ఉద్యోగులు

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రం నందు ఏపీ ఎస్ ఆర్టీసీ పరిస్కారం కానీ న మ న్య ల పై న కళ్యాణదుర్గం డిపో నందు శుక్రవారం రోజున ఆర్టీసీ డిపో ఉద్యోగులు ఉదయానే ఎర్రబాడ్జిలు ధరించి విధులకు హాజరయ్యారు తర్వాత 11.00 గంటలకు గేట్ మీటింగ్ రీజనల్ అధ్యక్షుడు ఆర్ వి భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో హెచ్ గంగప్ప, అధ్యక్షతన డిపో నందు గేట్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుంది, ఈ గేట్ మేటింగ్ లో క్రింది సమస్యల పైన పలువురు నాయకులు ట్రాఫిక్ నందు డిపో ప్రెసిడెంట్ వేణుగోపాల్ డిపో సెక్రటరీ విజయ్, చెన్నయ్య, గ్యారేజీ నాయకులు గ్యారేజ్ సెక్రటరీ ప్రతాప్ మరియు శేఖర్ సిబ్బంది మాట్లాడడం జరిగినది. గత 6సంవత్సరాలనుండి నిలిచిపోయిన ప్రొమోషన్స్ను కల్పించాలని, పెండింగ్ బకాయిలను ఇవ్వాలని ఎస్ఆర్ బిఎస్, ఎస్బిటి మరియు 2020,2021 సంవత్సరాల అరియర్స్ ఇవ్వాలని ఇంకా పలు డిమాండ్ల పైన గేట్మీటింగ్నందు వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉద్యోగుల యూనియన్ మరియు కళ్యాణదుర్గం డిపో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కొండాపురం పొగాకు నిషేధం పై వైద్య బృందంతో అవగాహన సదస్సు.



ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది

**బ్రహ్మ సముద్రం జులై 4 ప్రభాతవార్త**

కోనాపురం లో ఈరోజు జరిగిన హెల్త్ క్యాంపులో అనంతపురం మెడికల్ కాలేజ్ నుంచి వచ్చిన వైద్యుల బృందం సుమారు 60 మందికి పైగా ప్రజలకు పరీక్షలు నిర్వహించారు. నివారణ కమ్యూనిటీ ఔషధం అనే కార్యక్రమం లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో భాగంగా సమాజంలో ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాట్లను ప్రోత్సహించడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను నివారించి ప్రజారోగ్య కార్యక్రమాల ద్వారా అనారోగ్యం మరియు వ్యాధి బారిన పడకుండా నిరోధించడం మరియు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడం ద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించడం లాంటివి చేసి వైద్య సంరక్షణను మెరుగుపరచడం ఆరోగ్య సంరక్షణలో అసమానతలను తగ్గించడం, సమాజంలో ప్రజల ఆరోగ్య అవగాహన పెంచడం మరియు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడం మరియు ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపరచాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వైద్యుల బృందం గ్రామంలో పర్యటించి ఇళ్ల వద్ద ఉన్న ప్రజల యొక్క ఆరోగ్య స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. యన్ సి డి .సి డి.ఆర్బీ ఎస్కే క్యాన్సర్ స్క్రీనింగ్ ఏ విధంగా జరిగిందో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ రాజేంద్ర, డాక్టర్ అఫ్తాబ్, ఎంఎల్హెచ్ పీలు, ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుత్తిలో అమ్మవారికి లక్ష పుష్పార్చన

**గుత్తి, జూలై 4 ప్రభాతవార్త**



గుత్తిలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శుక్రవారం వారాహి నవరాత్రులను పురస్కరించుకొని శ్రీలక్ష్మీదేవికి లక్ష పుష్పార్చన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు గావించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం, దేవస్థాన కమిటీ సభ్యులు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

అమ్మవారికి పుష్పాలంకరణ చేసిన దృశ్యం ←

## భైరవాన్ తిప్పకు కృష్ణా జలాల తరలిస్తాం

**ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు**

**రాయదుర్గం జూలై 4 ప్రభాతవార్త**

జీడిపల్లి రిజర్వాయర్ నుండి భైరవాణి తిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాల తరలింపు ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నామనీ స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు కాలువ శ్రీనివాసులు పేర్కొన్నారు . సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా పాలనలో ఆగిపోయిన జీడిపల్లి భైరవానితిప్ప పనులను శనివారం పునః ప్రారంభిస్తుండటం తనకు ఎంతగానో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు వెనుకబడ్డ రాయదుర్గం కళ్యాణదుర్గం ప్రాంతాల రైతులకు ఈ ప్రాజెక్టు ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. గత టిడిపి పాలనలో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం రూ.968 కోట్లు మంజూరు చేసిందనీ గుర్తు చేశాను. 2019లో టిడిపి పాలనలోని దాదాపు 30 శాతం పనులు పూర్తి చేశాము. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఐదేళ్లపాటు ఈ పనులను పూర్తిగా స్తంభింప చేసింది. వెనుకబడ్డ ప్రాంతాభివృద్ధికి వరప్రసాదంగా భావిస్తున్న ఈ ప్రాజెక్టు ప్రాముఖ్యతను నేమకల్లు పర్యటనలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబుతో కలసి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాము. ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన సి.ఎం. హామీ ఇచ్చారు. ఆగిపోయిన పనులను తిరిగి కొనసాగిస్తూ త్వరగా పూర్తి చేసుకోవడానికి శక్తివంతన లేకుండా కృషి చేస్తాను. పనులు ప్రారంభానికి తోడ్పాటు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లాకు చెందిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## పాఠశాల వదిలి వెళ్ళొద్దండి సార్...

**కన్నీరు పెట్టుకున్న విద్యార్థులు**

**నాన్న మా సార్ కు చెప్పండి మళ్లీ మా తరగతికి రమ్మని అంటూ కన్నీరు పెట్టుకున్న విద్యార్థులు**

**కంబదూరు, జూలై 04, ప్రభాతవార్త**



ఉపాధ్యాయుడి గుండెలను హత్తుకుని విద్యార్థినీలు కన్నీరు పెట్టుకుంటున్న దృశ్యం

ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో గురువుల స్థానం ఎనలేనిది. పిల్లలకు పాఠాలు చెప్పడమే కాకుండా వారి వ్యక్తిత్వాలను నిర్వహించడంలో ఉపాధ్యాయుడి పాత్ర ఎంతో కీలకమైనది.పిల్లలు ఎక్కువ సమయంలో ఉపాధ్యాయులతో ఉంటారు. ఉదయం పాఠశాలకు వెళ్లినప్పుడు నుండి సాయంత్రం వరకు తల్లిదండ్రుల వద్ద కంటే ఉపాధ్యాయుల వద్ద ఎక్కువ సమయాన్ని గడుపుతారు .ఈ క్రమంలో పిల్లలకు పాఠాలు బోధించి వారిని ఉన్నత స్థానంలో నిలబెట్టడానికి ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తారు. అందుకే విద్యార్థులకు ఉపాధ్యాయులపై ప్రేమనురాగాలు పెంచుకుంటూ ఉంటారు. అలాంటి ఉపాధ్యాయులు దూరమైతే విద్యార్థులు తట్టుకోలేరు కన్నీరు మున్నీరు అవుతారు .ఈ క్రమంలోనే కంబదూరు మండల పరిషత్ కార్యాలయం సమీపంలోని ప్రాథమిక పాఠశాలలో ఇలాంటి ఘటన ఒకటి చోటు చేసుకుంది. పాఠశాలలో ఏడాదికి పైగా విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పిన హనుమంత రాయుడు అనే ఉపాధ్యాయుడు బదిలీపై వెళ్లడంతో శుక్రవారం సన్మాన కార్యక్రమం ముగించుకుని తిరిగి పాఠశాల నుండి వెళ్తుండగా కొందరు విద్యార్థినీలు ఆ ఉపాధ్యాయుడు గుండెను హత్తుకుని సార్ ప్లీజ్ సార్ మా పాఠశాల నుండి వెళ్ళొద్దండి అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఈ దృశ్యాన్ని చూసిన పలువురు కంటి తడి పెట్టుకున్నారు విద్యార్థులు పాఠశాలలో సమావేశానికి వచ్చిన తల్లిదండ్రుల వద్ద కూర్చొని బోరున విలిపించారు. నాన్న మాసార్కు చెప్పండి పాఠశాల వదిలి వెళ్ళొద్దని భావోద్వేగానికి గురయ్యారు. హనుమంతరాయుడు అనే ఉపాధ్యాయుడు పాఠశాలలో పనిచేసినప్పటి నుండి అడ్మిషన్ శాతం పెరిగిందని తల్లిదండ్రులు తెలిపారు. ప్రధానంగా పలువురు విద్యార్థులు గురుకుల పాఠశాల, ఏపీ ఆర్ ఎస్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి సీటు సంపాదించే విధంగా శిక్షణ ఇచ్చారని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుడు సేవలను కొనియాడారు . విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకోవడంతో ఉపాధ్యాయుడు హనుమంత రాయుడు కూడా భావోద్వేదానికి గురయ్యాడు.ఇలాంటి ఉపాధ్యాయుడు పాఠశాలలో మరికొద్ది రోజులు విధులు నిర్వహిస్తే విద్యార్థుల బంగారు భవిష్యత్తు మంచి పునాదులు ఏర్పడతాయ పేర్కొన్నారు .అయితే ఉపాధ్యాయుని కోసం ఆ విద్యార్థులు పెట్టిన కంటతడి తీరు పలు హృదయాలను కదిలిస్తోంది.

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**కళ్యాణదుర్గం, టౌన్ జూలై 04, ప్రభాతవార్త**



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

పట్టణ పరిధిలోని దొడగట్ట ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న చంద్రశేఖర్ , విశ్వనాథ్ ఉపాధ్యాయులు బదిలికావడంతో పాఠశాల సిబ్బంది సన్మాన కార్యక్రమం నిర్వహించి వారిని పూలు మాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. పలువురు మాట్లాడుతూ బదిలీ అయిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు వేణుగోపాల్, వెంకటేశులు, సీతలక్ష్మి,చంద్రశేఖర్, రాజన్న,రమేష్, జయలక్ష్మి, నాగలత, మనోహర్ విజయ్కృష్ణ తదితరఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సార్..నష్టానికి పరిహారం ఇప్పించి ఆదుకోండి..!

**-వేడుకొంటున్న రాకెట్లకు చెందిన బాధిత కౌలు రైతు వినోద్కుమార్**

**-ఎన్నిమార్లు పిర్యాదు చేస్తున్నా సరిగ్గా స్పందించడంలేదని ఆవేదన**

**ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త**



హంద్రీనీవా కాలువకు గండి కొట్టడంతో పంటకు జరిగిన నష్టంపై హంద్రీనీవా అధికారుల సమక్షంలో విచారణ జరుపుతున్న ఏవో బి.రామకృష్ణుడు (ఫైల్ఫోటో)



బాధిత కౌలు రైతు రాకెట్లకు చెందిన వినోద్కుమార్

హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు చేస్తున్న కాంట్రాక్టర్, అధికారులు ఎలాంటి ముందుచూపు లేకుండా కాలువలో నిలబడ్డ నీటిని బయటకు పంపేందుకు కాలువకు గండి కొట్టడంతో తాను 5 ఎకరాల్లో సాగు చేస్తున్న వేరుశెనగ పంట నీటి మునిగిపోయి తీవ్రంగా నష్టపోయాయని తనకు పరిహారం ఇప్పించి ఆదుకోవాలని మండల పరిధిలోని రాకెట్ల గ్రామానికి చెందిన పేద కౌలు రైతు వినోద్కుమార్ జిల్లా కలెక్టర్ను వేడుకొంటున్నాడు. తనకు సొంతంగా సెంటు భూమి కూడా లేకపోవడంతో గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే రైతు నుండి 5 ఎకరాలను కౌలుకు తీసుకొని అందులో వేరుశెనగ పంట సాగు చేస్తే హంద్రీనీవా కాలువకు గండి కొట్టిన ఫలితంగా పంట మొత్తం నీట మునిగిపోయి దాదాపు 3 లక్షల రూపాయలు నష్టపోవాల్సి వచ్చిందన్నారు. హంద్రీనీవా కాంట్రాక్టర్, అధికారుల నిర్వాకంవల్ల జరిగిన నష్టానికి పరిహారం అందించి ఆదుకోవాలని మండల కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక మొదలు జిల్లా కేంద్రంలో కూడా పలుమార్లు పిర్యాదులు చేయడం జరిగిందన్నారు. హంద్రీనీవా అధికారుల సమక్షంలో ఏవో విచారణ జరుపడం కూడా జరిగిందని అయినా ఇప్పటివరకు పరిహారం అందించే విషయంలో కదలిక లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తనకు జరిగిన నష్టంపై వెంటనే స్పందించాలని కలెక్టర్ను వేడుకొంటున్నాడు.

## ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో నాయకులు**

**చిలమత్తూరు, జూలై 4 ప్రభాతవార్త**



శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



ప్రభుత్వ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. హిందూపురం ఎమ్మెల్యే, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు చిలమత్తూరు మండలంలో శుక్ర వారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు సుపరిపా లనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా నాయకులు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అందించిన పథకాల గురించి కరపత్రాలను అందచేస్తూ వివరించారు. ఇది మంచి ప్రభుత్వమని ప్రజలు జేజేలు పలికినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏ శ్రీనివాసరావు, ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, మండల కన్వీనర్ శ్రీనివాసులు, టిడిపి నాయకులు నాగరాజు, లక్ష్మినారాయణ, అంజినప్ప, గౌరీశంకర్, అశ్వర్థప్ప, బాలాజీ, ఇతర టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## లేపాక్షి పిహెచ్సిలో ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో గర్భవతులకు అన్నదానం



గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**లేపాక్షి, జూలై 4 ప్రభాతవార్త**

లేపాక్షి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం లేపాక్షి శ్రీవీరభద్రస్వామి ఆలయ చైర్మన్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో గర్భవతులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామానందన్ మాట్లాడుతూ తన తల్లి రమామని పేరున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. తన జీవితకాలం మాతృమూర్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా 70 మంది గర్భవతులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామానందన్ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి



అల్లూరి సీతారామరాజు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**లేపాక్షి, జులై 4 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షిలోని రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సౌజన్యలక్ష్మి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయం ప్రాంగణంలో సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా స్వాతంత్ర్య ఉద్యమం నడిపిన మొదటి వ్యక్తి అల్లూరి సీతారామరాజు అన్నారు. మన్యం ప్రాంతంలో ప్రజల కష్టాలను చూసి చలించిన అల్లూరి సీతారామరాజు స్వార్థపరులైన బ్రిటిష్ పాలకులపై స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రకటించారని తహశీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మానేపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం



**లేపాక్షి, జూలై 4 ప్రభాతవార్త**

రాష్ట్ర అభివృద్ధితో పాటు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మానేపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ కులమతాలు, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ ఫలాలు అందుకుంటున్నారన్నారు. ప్రతి గ్రామంలో కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జ్ మారుతిప్రసాద్, ఆనంద్కుమార్, సిరివరం కిష్టప్ప, సూర్యప్రకాష్, నారాయణప్ప, అశ్వర్థనారాయణ, వెంకటేష్, జయకృష్ణారెడ్డి, డైరీ శ్రీరామప్ప, నాగరాజు, సిరివరం అనిల్, తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించాలి

**-పంచాయతీ కార్యదర్శిను ఆదేశించిన డీపీవో నాగరాజునాయుడు**

**-ఐవీఆర్ఎస్ కాల్స్లో నెగిటివ్ ఫీడ్ బ్యాక్పై ఆకస్మిక తనిఖీలు**

**-వివిధ సమస్యల గుర్చి అందిన పిర్యాదులపై సమగ్ర విచారణ**



ఇంటింటికీ చెత్త సేకరణ విషయమై ప్రజలతో ఆరా తీస్తున్న డీపీవో నాగరాజునాయుడు

**ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త**

ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) నాగరాజునాయుడు ఆదేశించారు. శుక్రవారం ఆయన ఉరవకొండ పట్టణంలో ఆకస్మికంగా వివిధ కాలనీల్లో పర్యటించి ప్రజలను కలిసి చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణ ఎలా కొనసాగుతోందని ఆరా తీశారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేఖరులతో డీపీవో



సర్పంచ్ మీనుగ లలితతో మాట్లాడుతున్న డీపీవో నాగరాజునాయుడు

నాగరాజునాయుడు మాట్లాడుతూ పంచాయతీరాజ్ కమీషనర్ ఆదేశాల మేరకు ఇంటింటి చెత్త సేకరణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని అందులో భాగంగానే ప్రతిరోజూ ఉదయాన్నే 7 గంటలకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ, పారిశుద్ధ్య పనులను ప్రత్యక్షంగా తాను తనిఖీలు చేయడం జరుగుతోందన్నారు. ఉరవకొండలోని సచివాలయం-2 పరిధిలోని కాలనీల ప్రజల నుండి ఇంటింటి చెత్త సేకరణ విషయమై ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా రాష్ట్రస్థాయి అధికారులకు నెగిటివ్ ఫీడ్ బ్యాక్ రావడంతో వాస్తవాలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడానికిగాను తాను ఆయా కాలనీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా ఇంటింటికీ చెత్త సేకరణ బాగా జరుగుతోందని ప్రజలు చెప్పారన్నారు. గత నెలలో జిల్లాలో ఇంటింటికీ చెత్త సేకరణ 58శాతంగా నమోదుకాగా ఈనెలలో 50శాతంగా ఉందని దాన్ని 80శాతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకొంటున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన పిర్యాదులపై కూడా విచారణ జరుపుతున్నామన్న డీపీవో పట్టణానికి చెందిన మీనుగ మధుబాబు తన ఇంటిని దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, గెన్నె ఎర్రిస్వామి అనే వ్యక్తికి చెందిన భూమి వివాదం, తమ భూమిలో పంచాయతీ మురుగునీటిని వదులుతోందని జగ్గా సాయి వరప్రసాద్ ఇచ్చిన పిర్యాదులపై క్షేత్రస్థాయి సమగ్ర విచారణ చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మేజర్ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, కార్యదరి ్శ గౌస్సాహెబ్ ఉన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులను సన్మానించిన టిడిపి నాయకులు వెంకటేశులు

**కనేకల్లు జూలై 04 ప్రభాతవార్త**

కనేకల్ మండల పరిధిలోని నాగేపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల నందు గత ఐదు సంవత్సరాలుగా బాధ్యతలు నిర్వహిస్తున్న హెడ్మాస్టర్ తిమ్మప్ప ఉపాధ్యాయులను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాళ్ళ వెంకటేశులు గ్రామవాసులు అందరు కలిసి ఘనంగా సన్మానించారు, హెడ్మాస్టర్ తిమ్మప్ప గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాల నందు ఎన్నో సదుపాయాలు సేవలు పిల్లలకు అందించారు, శుక్రవారం రోజున తిమ్మప్ప ఉపాధ్యాయులు నాగేపల్లి నుండి నింబగల్లుకు బదిలీ అవుతున్న తెలియగానే అక్కడున్న గ్రామ ప్రజలు చదువుతున్న పిల్లలు చాలా బాధపడ్డారు, అనంతరం ప్రతి ఉపాధ్యాయులు ఒక్కరు ఏదో ఒక రోజున ఏదో గ్రామానికి కచ్చితంగా బదిలీ కావాల్సిందేనని తిమ్మప్ప ప్రజలకు తెలిపారు, వారు ఈ పాఠశాలకు చేసిన సేవలకు గుర్తుగా గ్రామ ప్రజలందరూ సంతోషంగా హెడ్మాస్టర్ తిమ్మప్పకు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త వెంకటేశ్వర్ల తో పాటు గ్రామ ప్రజలు పాఠశాల పిల్లలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారత స్వాతంత్ర చరిత్రలో గొప్ప మహనీయుడు అల్లూరి జిల్లా ఎస్పీ వి. రత్న



అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పీ వి.రత్న

**పుట్టపర్తి, జులై 04, ప్రభాతవార్త**

భారత స్వతంత్ర చరిత్రలో గొప్ప మహనీయుడిగా అల్లూరి సీతారామరాజు నిలిచిపోయారని జిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జిల్లా ఎస్పీ వి.రత్న అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర చరిత్ర లో నిలిచిన ఒక గొప్ప మహనీయుడు అన్నారు. బ్రిటిష్ వారి గుండెల్లో సింహస్వప్నంగా నిలిచి, ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయమని కొనియాడారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి తన ప్రాణాలర్పించాడన్నారు. దేశభక్తి స్ఫూర్తి, భారతీయ జాతీయవాదం జ్వాలలను రేకెత్తించిందన్నారు. దేశంలో బ్రిటిష్ పాలకుల దోపిడీ, దమనకాండలకు వ్యతిరేకంగా నిలిచి తిరుగుబాటు చేపట్టేందుకు అనేకమందిని ప్రేరేపించిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు, ఎస్ బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, సూపరెంట్లు మల్లికార్జున ,సరస్వతి, RI వలి మహేష్, డీసీ ఆర్బి,డిటిఆర్బి సిఐలు ,శ్రీనివాసులు, సతీష్ బాబు, ARASI శ్రీరాములు, నరేష్ డిపిఓ,ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు. మొహరం వేడుకలు ప్రశాంతంగా జరుపుకోండిమొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ వి.రత్న జిల్లా ప్రజలకు తెలియజేశారు.ఎక్కడైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ సోదర, సోదరి భావంతో ఈ వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. గ్రామాలలో జలిధి రోజున చిన్న సరిగెత్తి, పెద్ద సరిగెత్తి కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ముగిసే విధంగా సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.మొహరం వేడుకలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశించారు.


03ATP04_03ATP04.qxd 04-07-2025 PM 11:40 Page 1



# ఇచ్చిన హామీలను మరిచి..కార్పోరేట్ శక్తులకు విద్యుత్ రంగాన్ని అప్పగించే కుట్ర
## - సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, జులై 4 ప్రభాతవార్తబ్యూరో

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచిపోయి, విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి అప్పగించేందుకు కుట్ర పన్నుతోందని జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. అనంతపురం, నీలం రాజశేఖర రెడ్డి భవనంలో సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ.. సర్దుబాటు ఛార్జీల పేరిట ఇప్పటికే రూ.15,485 కోట్ల భారంను ప్రజలపై మోపింది. ఇప్పుడు గృహ వినియోగదారులపై స్మార్ట్ మీటర్లు బలవంతంగా అమలు చేయడం ప్రజా వ్యతిరేక ధోరణికి నిదర్శనమన్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఈ విధానాలన్నింటినీ తీవ్రంగా వ్యతిరేకించారు. అదానీతో చేసిన విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలంటూ ఉద్యమించారు. కానీ ఇప్పుడే అధికారంలోకి వచ్చాక అదే ఒప్పందాలను సమీక్షించకుండా కొనసాగించడం అనైతికం, ప్రజల పట్ల మోసమే అని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో చేసిన అదానీ ఒప్పందాల వల్ల రాబోయే 25 ఏళ్లపాటు రూ.1.10 లక్షల కోట్ల భారం ప్రజలపై పడనుందన్నారు. అలాంటి ఒప్పందాలను సమీక్షించకుండా కొనసాగిస్తే అది మరోసారి కార్పొరేట్ లాభాలకే లొంగిపోవడమేనన్నారు. ఈ నేపథ్యంలో పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల అమలను రద్దు చేయాలని, అదానీ ఒప్పందాలను నిలిపి వేయాలని సిపిఐ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ డిమాండ్లను సాధించేందుకు జూలై 5న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే సిపిఐ నిరసన కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రజా హక్కుల పరిరక్షణకు ముందుండాలని" జాఫర్ పిలుపునిచ్చారు.



జిల్లా కార్యదర్శి జాఫర్

# మునగ సాగు-రైతులకు బాగు - ఎ.పి.ఓ

బుక్కరాయసముద్రం జూలై 4 ప్రభాతవార్త

మునగ రైతుకు ఉపాధి హామీ బాసట పూర్తి ఉచితంగా మునగ సాగు చేసుకోవచ్చునని ఏపిఓ సుజాత అన్నారు.గురువారం ప్రభాతవార్త తో మాట్లడుతూ మునగ సాగును ప్రధాన పంటగా గాని,పొలం గట్ల వెంబడి చుట్టూ అంతర పంటగా గాని ఏసుకొవచ్చును.ప్రత్తి,మిరప,మొక్కజొన్న, కూరగాయలు పండించే రైతులు వారి పొలంచుట్టూ రెండువరసలలో ఒక ఎకరానికి 190 మొక్కలు నాటితే ఉపాధి హామీ పథకం నుండి రెండు సంవత్సరాలకుగాను పూర్తిగా ఉచితంగా రూ,32000 లు ఆర్థిక సాయం అందించబడును.అంతేకాకుండా 190 మొక్కలకుగాను సుమారు రూ, 1,50,000 పైబడి అదనపు ఆదాయం పొందవచ్చును. అదేవిదంగా ఒక ఎకరంలో మునగను ప్రధాన పంటగా సాగు చేస్తే 448 మొక్కలకు గాను ఉపాధి హామీ పథకం నుండి రెండు సంవత్సరాలకు రూ,94,275 లు పూర్తి ఉచిత ఆర్థిక సహాయం అందించబడుతుంది.తద్వారా ఒక ఎకరంలో రూ, 2,60,000 నుండి రూ,3,00,000 లవరకు ఎటువంటి పెట్టుబడి లేని అధిక ఆదాయం పొందవచ్చును.మునగతోపాటు పొలాల్లో ఫారం పాండ్లు తవ్వుకుంటే బావులు బోర్లల్లో భూగర్భ జలా లను పెంపొంది ంచుకోవచ్చును. పూర్తి వివరాల కొరకు ఎపిఓ సుజాతను సంప్రదించాల న్నారు. సెల్‌నంబర్ 7995551953.మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఎపిఓ సుజాత

# ఉపాధి పనులు కల్పించాలని ఎంపిడిఓను కలసిన కూలీలు

బుక్కరాయసముద్రం జూలై 4 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం గ్రామంలో ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని ఉపాధి హామీకూలీలు ఎంపిడిఓ సాల్మన్‌రాజ్ ను కలసి పనులు కల్పించాలని కోరారు.ఈ సందర్బంగ కూలీలు మాట్లడుతూ గత 2 వారాలుగా పనుల పనులు లేక కూలీలు ఇబ్బందులు పడుచున్నారు.బుక్కరాయ సముద్రం చాలా పెద్ద గ్రామం ఎక్కవ మంది కూ లీ పనులమీద ఆదారపడి కుటుంబాలను పోషించుకుం టున్నారు.పనులు లేకపోతే ఇతర గ్రామాలకు వలస లు పోవాల్సి వస్తుంది. గ్రామంలో జాబ్‌కార్డు కలిగినవారు 3757 కుటుంబాలు ఉన్నాయి, ఇందులో 5900 మంది కూలీలు, పనులకు వెల్లేవారు 1654 మంది పనులకు పోవుచున్నారు.మాకు ఉపాధి పనులు తప్ప మాకు పనులు లేవు ఈ పనుల నుండే మాకు జీవనా ధారం.పనులు కల్పించాలని విన్నవిం చుకున్నారు.అనంతరం కూలీలతో ఎంపిడిఓ సాల్మన్‌రాజ్ మాట్లడుతూ ఉపాధి పనులకు సంబంది ంచిన నివేదికలను సంబందిత జిల్లా అధికారులకు నివేదికలను పంప డం జరిగింది వాటికి అనుమతి వచ్చిన వెంటనే .రెండు మూడు రోజుల్లో పనులు కల్పిస్తామని కూలీలకు హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపి డిఓ తోపాటు ఏపిఓ సుజాత,టెక్నికల్ అసిస్టెంట్ పరందామ తదితిరులు పాల్గొన్నారు.



కూలీలతో మాట్లడుతున్న ఎంపిడిఓ సాల్మన్



పనులు కలించాలని ఎంపడిఓ ను కలసిన కూలీలు

# 6న ప్రపంచ జూనోసిస్ దినోత్సవం

బుక్కరాయసముద్రం, జూలై 4 ప్రభాతవార్త

పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జూలై 6న నిర్వహించే ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని బుక్కరాయసముద్రం ప్రాంతీయ పశు వైద్యధికారి డాక్టర్ రత్నకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లడుతూ పశువుల నుండి మనుషలకు మనుషల నుండి పశువులకు వ్యాప్తిచెందే వ్యాధులను జోనోటిక్ వ్యాధులు అంటారు. ఇలాంటి వ్యాధులు మానవులకు కానీ పశువులకుకానీ కొన్ని ప్రాణాంతకం అయినటువంటి వ్యాధులు ఉన్నాయి.

ఉదాహరణకు రాబీస్,బ్రూసెల్లోసిస్, ఎంసెపాలిటిస్,ఆంత్రాక్స్ సిస్టసిసర్కొసిస్ వ్యాధులు చాలా తీవ్రమైనవి. ఇటు వంటి వ్యాధులపై ప్రజలకు,పశు పోషకులకు,పెంపుడు కుక్కల యజమా నులకు అవగాహన కల్పించడం జూనోసిస్ డే ముఖ్య ఉద్దేశ్యం. ఇందులో భాగంగా 6వ తేది బుక్కరాయ సముద్రం ప్రాంతీయ పశు వైద్యశాల యందు పెంపుడు కుక్కలకు వీధి కుక్కలకు ఉదయం 9.30నిపాల నుండి రాబీస్ వ్యా ధి నివారణ టీకాలు ఉచితంగా అందిస్తున్నారు.ఈ అవకాశాన్ని పశుపోష కులు పెంపుడు కుక్కల యజమానులు వినియోగించుకోవాల్సిందిగా డాక్టర్ ఏవీ రత్నకుమార్ సహాయ సంచాలకులు ప్రాంతీయ పశువైద్యశాల బుక్కరాయసముద్రం వారు కోరడమైనది.

# అల్లూరి జీవితం ఆదర్శనీయం - టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజనేయులు

అనంతపురం రూరల్ , జూలై 04 ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జీవితం ఆదర్శనీయమని టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా గిరిజన సంక్షేమ మరియు పర్యటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముం దుగా గిరిజన పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రార్థన గీతం ఆలాపన చేశారు. అనంతరం ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి అల్లూరి చిత్రపటానికి పుష్పాంజలి వే సి ఘనంగానివాళులుఅర్పించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి టిడిపి ఎస్టి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజనేయులు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు అన్నది ఒక పేరు కాదని అది ఒక సమూహ శక్తి, స్వతంత్ర సంగ్రామ భేరి అని పేర్కొన్నారు. ఉత్తర భారత దేశంలో స్వతంత్రోద్యమం ఎగసిపడుతుంటే తెలుగు రాష్ట్రంలోని పశ్చిమగోదావరి జిల్లా అడవుల్లో అగ్నికణంలా అల్లూరి సీతారామరాజు పుట్టారని అన్నారు. తెల్లవారి బానిస సంకెళ్లకు వ్యతిరేకంగా మొదట పోరాటం చేసిన వీరుడు సీతారామరాజు అన్నారు. మన్యం ప్రాంతంలో గిరిజనులు సమీకరించి బ్రిటిష్ ప్రభుత్వం పై తిరుగుబాటు చేశారన్నారు. కొన్నేళ్లపాటు సమరశీల ఉద్యమాలకు అల్లూరు సీతారామరాజు నాయకత్వం వహించి.. స్వతంత్రం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయలేదన్నారు. తెల్లవాడి తుపాకీ గుళ్లకు రొమ్ము విరిచి ఎదురు నిలబడి ప్రాణ త్యాగం చేసి స్వతంత్ర ఉద్యమ జ్వాలలను రగిలి ంచి వెళ్లారన్నారు. ఆ మన్యం వీరుని స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు పెద్ద పీట వేస్తోందన్నారు. అల్లూరి సీతారామ రాజు దేశ భక్తి కలిగిన మహనీయుడని మానవతావాదిగా నాయకత్వ లక్షణాలతో విలక్షణమైన వ్యక్తిత్వాన్ని కలిగి నిత్యం ధ్యానం పూజలతో జీవన శైలిని కొనసాగిస్తూ గొప్ప స్వాతంత్ర సమర యోధుడిగా అవతరి ంచారని తెలిపారు. గిరిజన తెగలకు సంబంధించిన మాన్యం ప్రాంతాల్లోని గిరిజన ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి వారి సమ స్యల పట్ల చెల్లించి ఆనాడు బ్రిటిష్ వారితో పోరాడి మాన్యప్రాంత ప్రజలకు ఎంతో న్యాయం చేశారని అతి చిన్న వయసులోనే వీరమరణం పొందిన అల్లూరి సీతారామరాజు సేవలను గుర్తించి ప్రభుత్వం నేడు అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన పాఠశాలల విద్యార్థులు, పలువురు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల ప్రతినిధులు ,విజిలెన్స్ కమిటీ సభ్యులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజనేయులు.

# శ్రీ రుక్మిణీ సమేత పాండురంగస్వామి బ్రహ్మోత్సవాలు
## - దేవాదాయశాఖ కార్యనిర్వాహణాధికారి ఎ.క్రిష్ణయ్య

పామిడి, జులై 04 ప్రభాతవార్త

పవిత్ర పుణ్యతీర్థమైన చంద్రబాగ నదీ తీరమున ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన శ్రీ క్షేత్రపుండరీపురమున స్వయంభువుగా వెలసిన త్రిమూర్తి స్వరూపుడు శ్రీశ్రీశ్రీ విఠలపాండురంగని అంశచే పవిత్ర పినాకిని నదీతీరమున ఉన్నటువంటి పామిడి శ్రీ రంగసుభేఫిర్కా భగవాన్‌దాస్ దేవాలయం నందు నెలకొన్న అపర పండరీపుర విఠలుగా ప్రఖ్యాతి గాంచిన శ్రీ విఠల రుక్మిణీ సమేత బ్రహ్మోత్సవాలు శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆషాఢ శుద్దదశమి ఈనెల 5న శనివారం ప్రారంభమై ఆషాఢ బహుళ పాడ్యమి 11వ తేది శుక్రవారం వరకూ అత్యంత వైభవంగా జరుగుతాయని దేవాదాయశాఖ కార్యనిర్వాహణాధికారి ఎ.క్రిష్ణయ్య శుక్రవారం 'ప్రభాతవార్త' ద్వార తెలియజేశారు. 5న ఉదయం కర్కాటక లగ్నము నందు స్వస్తిపుణ్యాహవాచనము శ్రీ మహాగణపతిపూజ, నవగ్రహ ఆహ్వానము అభిషేకములు, అర్చన మంగళ హారతి ప్రధాన కలశస్థాపన, శ్రీ లక్ష్మీవ్రతం నివేదన మహామం గళహారతి 6న ఉదయం అభిషేకములు, అర్చన మంగళహారతి, ద్వజారోహనము, హోమములు, గరుడ వాహనసేవ 7న అభిషేకములు, అర్చన శ్రీ హనుమాన్ వాహ నసేవ, హోమము, పూర్ణాహుతి, నివేదన మంగళహారతి 8న అభిషేకములు, అర్చన శ్రీ హంస వాహనసేవ, హోమము, పూర్ణాహుతి, మంగళహారతి 9న అభిషేకములు, అర్చన శ్రీ ఐరావత వాహనసేవ 10న అభిషేకములు, అర్చన గోపాలకాలధయిహుండీ మహోత్సవం శ్రీ వారి బ్రహ్మోత్సవం శ్రీ విఠోబ స్వాముల వారు రుక్మిణిదేవి సమేతముగా బ్రహ్మరథంపై ఊరేగింపు 11న అభిషేకములు, అర్చన మంగళహారతి వసం తోత్సవం శ్రీ అశ్వ వాహనసేవ కార్యక్రమాలు జరుపబడున్నారు. బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవం రోజైన దశమి నాడు ఉదయం శ్రీ లక్ష్మీవ్రతాన్ని పురష్కరించుకుని సాక్ష్యాత్తు శ్రీ లక్ష్మీ స్వరూపమైన శ్రీ రుక్మిణి అమ్మవార్లకు ఆలయానికి వచ్చిన మహిళల చేత వడినింపి తదుపరి మహిళలందరికీ శ్రీ అమ్మవారి పసుపు కుంకుమ వడిబి య్యం గాజులు రవికె ఇవ్వబడుతుందని దేవాదాయశాఖ ఈఓ ఎ.క్రిష్ణయ్య వెల్లడించారు.

# 6న ఉచిత దంత చికిత్స వైద్యశిభిరం - డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు

పామిడి, జులై 04 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపం నందు ఈనెల 6వ తేది ఆదివారం లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో అనంతపురం శ్రీ ప్రఖ్యాత్ డెంటల్ హాస్పిటల్ వారి ఉచిత దంత చికిత్స వైద్యశిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అద్యక్షులు ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, అద్యక్షులు రఘువీర్‌రావు పేర్కొన్నారు. లయన్స్‌క్లబ్ ద్వార ప్రజారోగ్యాల పరిరక్షణ కోసం వైద్యశిభిరాలను నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్టు శుక్రవారం 'ప్రభాతవార్త' ద్వార డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, రఘువీర్‌రావు తెలియజేశారు. ఉచిత దంత చికిత్స వైద్యశిభిరంలో పళ్ళసెట్లు, కట్టుడు పళ్ళకు పరిష్కారాలు, ఎత్తు, వంకర పళ్ళకు సరిచేయు పరీక్షలు చేస్తారంటూ చిన్నపిల్లలు, వృద్దులు, వికలాంగులకు ప్రాధాన్యతను ఇవ్వడటం జరుగుతుందన్నారు. శిభిరానికి హాజరయ్యే వారం తా తలస్నానం చేసి శుభ్ర మైన దుస్తులు దరించి రావా లన్నారు. అన్నిరకాల దంత సమస్యలు, చిగుళ్ళ సమస్య లు, దీర్ఘకాలిక దంత సమ స్యలను పరీక్షిస్తారని దంత పరీక్షల అనంతరం అవసర మైన మందులను ఉంచితంగా అందజేయటం జరుతుందని వివరించారు. అందరికీ మంచి ఆరోగ్యాన్ని అందించాలన్న ఉద్దేశ్యంతో చేపడు తున్న ఉచిత దంత చికిత్స వైద్యశిభిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్ల పాటి తిరుపతినాయుడు, రఘువీర్‌రావు కోరారు.



.డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు,



రఘువీర్‌రావు.

# మొహర్రం వేడుకలను శాంతియుతంగా జరుపుకోండి - ఘర్షణలకు పాల్పడితే శిక్ష తప్పదు - ఎస్ఐ లక్ష్మణరావు

ఆత్మకూరు జూలై 4 ప్రభాతవార్త

మండలంలో ప్రార ంభమైన మొహర్రం వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆత్మకూరు ఎస్ఐ లక్ష్మణరావు సూచించారు.ఈ సందర్బ ంగా ఆయన మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మొహర్రంను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు.వ్యక్తగత,రాజకీయ కక్షలను దృష్ఠిలో ఉంచుకొని గొడవలకు దిగడం వంటివి జరగకూడదన్నారు. ప్రజల మధ్య ఐక్యత,సామరస్యం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.ఎవ్వరైనా శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకుదేనని తెలియజేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పండుగను జరుపుకోవాలన్నారు.

# కర్ణాటక మద్యం జిల్లాలో ప్రవేశించకుండా నిఘాఉంచండి : ఎక్సైజ్ డిసి నాగమద్దయ్య

అనంతపురం వైద్యం జూలై 4 ప్రభాతవార్త

కర్ణాటక మద్యం అనంతపురం జిల్లాలోకి ప్రవేశించకుండా నిరంతరం గస్తీ నిర్వహించి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఆదేశించారు. శుక్రవారం ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ఆ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి పిఎస్ రామ్మోహన్ రెడ్డిలతో కలిసి జిల్లాలోని అన్ని ఎక్సైజ్ స్టేషన్లో ఇన్స్పెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవోదయం 2.0 లో భాగంగా జిల్లాలో 51 గ్రామాలను నాటు సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాము మిగిలిన గ్రామాలను నాటు సారా రహిత గ్రామాలుగా రూపొందించాలని అన్నారు కల్తీ మద్యం, ఎమ్మార్పీ ధర ఉల్లంఘన, నాటు సారా తయారీ అరికట్టాలని, మద్యం షాపులు సమయపాలన పాటించేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. నాటు సారా కేసు ముద్దాయిలను వెంటనే అరెస్ట్ చేయాలని పెండింగ్ లో ఉన్న గ్రేవ్ క్రైమ్ మరియు నాన్ గ్రేవ్ క్రైమ్ కేసుల్లో విచారణ త్వరతగిన పూర్తి చేసి ఛార్జిషీట్ నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే పెండింగ్ లో ఉన్న వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు త్వరగా వేలం వేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఔఅనంతపురం ఎన్ఫోర్స్మెంట్ అధికారి శ్రీరామ్ ఇన్స్పెక్టర్లు ఏం. సత్యనారాయణ, కె. జయనాథ రెడ్డి , అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్ద

# ఘనంగా వంగవీటి మోహన్ రంగా జయంతి

అనంతపురం వైద్యం 4 ప్రభాతవార్త

వంగవీటి మోహన్రంగా 78వ జయంతి వేడుకలు రాయలసీ మహా సంఘం అధ్యక్షులు తొండపునాటి శంకర య్యఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోహన్ రంగా తూర్పు విజయవాడకు 1980లో అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించి నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేశారని అన్నారు.అదే బాటలో బలిజ కుల అభివృద్ధికి రంగా చేసిన సేవలను కొనియాడారు. రాయలసీమ బలిజ మహా సంఘం యువజన అధ్యక్షులు తొండపునాటి రమేష్ మాట్లాడుతూ 1948లో జన్మించి 1974 నాటికి కోస్తా ప్రాంతంలో ఒక ప్రజా యువ నాయకుడిగా ఎదిగి బలహీన బడుగు వర్గాలకు అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. ఇప్పటికి అతనిని ఆదర్శంగా తీసుకొని బలిజల ఇప్పటికీ ఆయననను ఆచరిస్తున్నారు అనిఅన్నారు. ఈ కార్యక్ర మంలో రాయలసీమ బలిజ మహా సంఘం కార్యవర్గ సభ్యులు కోనేటి సాయి ప్రసాద్ ,పున్నం విజయభాస్కర్ ,పాములాయి వెంకటేశ్వర్లు, చలపతి, జివి రమణ సురేష్, నాగేంద్ర ప్రసాద్, రవికుమార్ , రామకృష్ణ, శ్రీధర్, పద్మజ, పెద్దన్న, సాయి సందీప్, చంద్రశేఖర్, మధుసూదన్, రామాంజనేయులు, మనోహర్, వెంకట రమణ, మరియు బలిజ సోదర సోదరీమణులు సాహితి వాసంతి డిప్యూటీ మేయర్, రంగనాయకులు, నాగభూషణం ,వీరన్న, నాగరాజు, నాగేంద్ర, ధ్రువా, ప్రసాద్, రాజేష్, రవికుమార్, తలుపూరు వెంకటేష్ , పాల్గొన్నారు.



వంగవీటి మోహన్ రంగా చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

అనంతపురం వైద్యం జులై 4 ప్రభాతవార్త

అంతర్జాతీయ సహకార వారోత్సవాలు లో భాగంగా రాచానపల్లి ప్రాథమిక వ్యవసా య సహకార సంఘం ఆధ్వర్యంలో సిండికేట్ నగర్ లోని జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులకు గ్రావ ఎములో సహకార సంఘం గురించి , సహకార సంఘం అభివృద్ధి గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి అఫీషియల్ పర్సన్ ఇంచార్జ్ రోషన్ జమీర్ చేతుల మీదగా బహుమానాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘపు అఫీషియల్ పర్సన్ ఇంచార్జ్ అయిన బీ.రోషన్ జమీర్ మాట్లాడుతూ సహకారం అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘపు సంఘపు సీఈఓ ఆర్ .శ్రీనివాసులు , సంఘ సిబ్బంది జడ్పీహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు దివాకర్ రెడ్డి ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సహకార వారోత్సవాల గురించి విద్యార్థులకు వివరిస్తున్న సొసైటీ అధికారులు

# వైశ్య జాతి మణిహారం కొణిజేటి రోశయ్య

అనంతపురం వైద్యం జూలై 4 ప్రభాతవావైశ్య జాతి మణిహారం కొణిజేటి రోశయ్య అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి ముడియం రమణ అన్నారు రోశ య్య 92వ జయంతిని పురస్క రించుకొని అనంతపురం నగరం లోని ఎన్టీఆర్ మార్గంలో ఉన్న రోశయ్య విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రం ముఖ్యమంత్రిగా గవర్నర్ గా విశేష సేవలు అందించారని తన రాజకీ య జీవితంలో మచ్చలేని నాయకుడిగా ఎదిగారని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఈ కార్యక్రంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాయలసీమ రీజియన్ చైర్మన్ నగరూరు చంద్ర మహేష్ , ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి సింధనూర్ నాగరాజు , ఆర్యవైశ్య నాయకులు భూపాల ప్రభాకర్ , ఇల్లూరి సురేష్, మాకం సురేష్ , శివ తదితరులు పాల్గొన్నారు.



రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస ్తున్న దృశ్యం

# కట్ట కింద పల్లి లో భక్తిశ్రద్ధలతో చిన్న సరిగెత్తు పీర్ల పండగ ఉత్సవం

అనంతపురం రూరల్, జూలై 04 ప్రభాతవార్త :అనంతపురం రూరల్ మండలం కట్టకింద పల్లి గ్రామంలో చిన్న సరిగెత్తు పీర్ల పండుగ బ్రహ్మోత్సవము కార్యక్రమాన్ని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలు ఘనంగా నిర్వహించారు. చిన్న సరిగెత్తు పీర్ల పండగ లో భాగంగా శుక్రవారం గ్రామ ప్రజలు చిన్న చెరిగెత్తు పీర్ల పండుగ మహోత్సవాని గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించి గ్రామంలోని వీధులలో పేర్లను ఊరేగింపు మహోత్సవాన్ని నిర్వహించారు



పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం.

# రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రభుత్వ భవనాలను తనిఖీ చేసిన కేంద్ర బృందం

అనంతపురం రూరల్, జులై 4 ప్రభాతవార్త :అనంత రూరల్ మండలం రాచానపల్లి గ్రామ పంచాయతీ కి ప్రభుత్వ భవనాలు అయినా పంచాయతీ కార్యాలయం, స్కూల్స్, అంగన్ వాడి కేంద్రాలు, ఆరోగ్యం కేంద్రాలు, మరుగుదొడ్లు, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం, ప్రతి ఇంటి నుంచి తడి చెత్త పొడి చెత్త సేకరణ వివరాలను ప్రభుత్వ భవనాలను కేంద్ర బృందం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డి. పి. ఆర్. సి సౌజన్య,ఎం. పి. డి. ఓ., మాధవి,డిప్యూటీ యం. పి. డి. ఓ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎ. ఇ సునీత,పంచాయతీ కార్యదర్శి, మహమ్మద్ రఫీ, సచివాలయం సిబ్బందికి, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




ప్రభుత్వ భవనాలను తనిఖీ చేస్తున్న కేంద్ర బృందం.

# 43.60 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం

అనంతపురం కలెక్టరేట్, జూలై 4 ప్రభాతవార్త

అనంతపురం ప్రాంతీయ నిఘా అధికారి వైబిపిటిఎ ప్రసాద్ ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులతో కలిసి విజిలెన్స్ అనంతపురం అధికారులు డి. హీరేహాళ్ మండలం లింగమనహళ్లి గేటు వద్ద వాహన తనిఖీ చేసి కర్ణాటక రాష్ట్రమునకు అక్రమ రవాణా చేస్తున్న 43.60 క్వింటాళ్ల పిడిఎస్‌తో పాటు ఒక బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిబంధనల మేరకు చట్టపరమైన చర్యల నిమిత్తం డి. హీరేహాళ్ మండల డిప్యూటి తహశీల్దార్ సురేష్‌కుమార్‌కు స్వాధీనపర్చడం జరిగింది. నిందితులు కర్ణాటక రాష్ట్రానికి చెందిన డ్రైవర్ తిప్పేశ, బియ్యం, వాహన యజమాని ఆర్.సురేష్‌లపై డి.హీరేహాళ్ పోలీసుస్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎస్.జమాల్‌బాష, డిసిటిఓ బి.సురేష్‌కుమార్, సిఎస్‌డిటి ఎం.సురేష్‌బాబు, డి. హీరేహాళ్ మండలం రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న దృశ్యం

# తాను మంత్రిగా ఉన్నప్పుడే అన్న క్యాంటీన్లకు తొలి అడుగు పడింది
## - రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో అన్న క్యాంటీన్ కు భూమి పూజ..- 3నెలల్లో నిర్మాణం పూర్తి చేసి.. 3పూటలా భోజనం అందిస్తామన్న పరిటాల సునీత.. - పేదల నోటి ముద్ద లాగిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి..- మాట ఇచ్చిన ప్రకారం అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామన్న సునీత..

రాప్తాడు, జులై 4 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు తొలి అడుగు పడింది. ఎమ్మెల్యే పరిటాల సునీత రాప్తాడులోని పాత హాస్పిటల్ సమీపంలో అన్న క్యాంటీన్ కు భూమి పూజ చేశారు. ఈ కార్యక్ర మంలో అధికారులు, ప్రజాప్ర తినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. క్యాంటీన్ కు భూమి పూజ చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో తాను పౌరసరఫరాలశాఖ మంత్రిగా ఉన్నప్పుడే రాష్ట్రంలో అన్న క్యాంటీన్లకు తొలి అడుగు పడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అప్పట్లో ఛత్తీస్ ఘడ్, చెన్నై ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యాంటీన్లను పరిశీలించామన్నారు. ఛత్తీస్ ఘడ్ లో క్యాంటీన్ల కంటే చెన్నై ప్రాంతంలో ఏర్పాటు చేసిన అమ్మ క్యాంటీన్లు ఎంతో బాగున్నాయన్నారు. అక్కడ భోజనం రుచితో పాటు, పూర్తి పరిశుభ్రమైన వాతావరణంలో క్యాంటీన్లు ఉండేవన్నారు. తాము అందించిన రిపోర్ట్ ప్రకారం రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. అయితే జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడ చంద్రబాబుకి మంచి పేరు వస్తుందోనన్న దురాలోచనతో క్యాంటీన్లను మూసివేయించారన్నారు. పేదివాడి నోటి వద్ద ముద్ద లాగిన దుర్మార్గుడు జగన్ అని మండిపడ్డారు. కానీ మేము వచ్చాక అన్న క్యాంటీన్లను పునఃప్రారంభిస్తామని హామీ ఇచ్చామని.. ఇచ్చిన మాట ప్రకారం క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇందులో భాగంగా కొత్తగా రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరిన వెంటనే మంజూరు చేశారన్నారు. ఇక్కడ జాతీయ రహదారికి ఆనుకుని అందరికీ కనిపించేలా క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. రాప్తాడుకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు, కూలీలతో పాటు జాతీయ రహదారి మీదుగా వెళ్లే వారికి కూడా ఇది ఉపయోగపడుతుందన్నారు. ప్రతి రోజు ఒక పూటకు 3వందల మందికి పైగా, 5రూపాయలకే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం అందిస్తామన్నారు. ఎవరైనా తమ పుట్టిన రోజులు, పెళ్లి రోజులు ఇతర శుభకార్యాల సమయంలో ఇక్కడ భోజనం పెట్టిస్తే బాగుంటుందన్నారు. ఇందుకు దాతలు ముందుకు రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మూడు నెలల్లోపు అన్న క్యాంటీన్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని.. అయితే రెండు నెలల్లోపే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు



అన్నా క్యాంటీన్లకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

# ప్రత్యేక హోదా కోసం ఉద్యమించాలి
## – ఆల్ ఇండియాకి జెహింద్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దశరథ రామిరెడ్డి

అనంతపురం కల్చరల్, జులై 4 ప్రభాతవార్త

రాష్ట్ర విభజన తర్వాత కేంద్రం ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధించుకోలేకపోయామని ఆల్ ఇండియా జైహింద్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దశరథ రామిరెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక హోదా కోసం ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శుక్రవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో సమాజ్‌వాదీ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన తర్వాత కేంద్రం ఇచ్చిన హామీల్లో ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ పదేళ్ల ఉంటుందన్నారు. కానీ ప్రస్తుతం ఏపీకి ఎలాంటి రాజధాని లేదన్నారు. అలాగే ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పారన్నారు. దీన్ని కూడా సాధించుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నామన్నారు. విభజన చట్టం హామీలన్నీ తుంగలో తొక్కారన్నారు. విశాఖ రైల్వేజోన్, అనకాపల్లిలో హైడ్రోజన్ ప్లాంట్ తప్ప మరేవీ మంజూరు కాలేదన్నారు. ప్రత్యేక హోదా మరుగున పడిన అంశమే.. కానీ, మరచిన అంశం కాదన్నారు. ప్రజల్లో నివురుకప్పిన నిప్పులా బాగా నాటుకున్న సెంటిమెంట్‌గా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన ప్రతిపక్షం చేయలేని ఈ అంశాన్ని ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు చేయాల్సిన అవసరం ఉంద న్నారు. ప్రత్యక్ష కార్యాచరణ ఏమిటంటే.. పాఠశాలలు మూయించాలని, ప్రజాప్రతినిధులను ఘెరావ్ చేయాలని, ప్రభుత్వ కార్యాలయాలు మూయించాలని, ఎక్కడ వాహనాలు అక్కడ తిరగనివ్వరాదని, సకల జనుల సమ్మె, నిరాహార దీక్షలు, ధర్నాలు, కనీసం మార్చ్ నిర్వహించాలని, వెంటనే శాసనసభ సమావేశమై ప్రత్యేక హోదా తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపించాలన్నారు. సమావేశంలో నాయకులు కేవీ రమణ, ఆకుతోటపల్లి నారాయణరెడ్డి, ఆర్పీఎస్ఎస్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉచితంగా అందించే కంది విత్తనాన్ని సద్వినియోగం చేసుకోండి..
## - వేరుసెనగకు అంతర పంటగా మరో పంట వేసుకోండి..- రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన..

రామగిరి, జులై 4 ప్రభాతవార్త

ప్రభుత్వం రైతులకు ఉచితంగా అందించే కంది విత్తనాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం నసనకోట గ్రామంలో రైతులకు కంది విత్తనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు. గ్రామ పరిధిలోని రైతులకు ఎల్.ఆర్.జి 52, 105 రకం విత్తనం కందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్‌లో రైతులు వేరుసెనగతో పాటు కందిని అంతర పంటగా వేసుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. కొన్ని చోట్ల కంది మాత్రమే వేసుకుంటున్నారన్నారు. వేరుసెనగతో పాటు కచ్చితంగా అంతర పంటగా మరో రకం పంట వేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే కంది విత్తనాన్ని ఎవరూ బయట విక్రయించకూడదన్నారు. వ్యవసాయశాఖ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

04ATP04_04ATP04.qxd 04-07-2025 PM 11:04 Page 1



# మతసామరస్యానికి అతీతంగా గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలు

## - స్వామిని దర్శించుకుని ఏర్పాట్లను పరిశీలించిన ఎంపి అంబికా లక్ష్మినారాయణ



కుల్లాయి స్వామిని దర్శించు కుంటున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ



స్థానిక టిడిపి నాయకులు, ఆలయ సిబ్బందితో ఎంపి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

అనంతపురం, జులై 4 ప్రభాతవార్తబ్యూరో

శింగనమల నియోజకవర్గం, నార్పల మండలం, గూగూడు కుల్లాయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ ఆంజనేయస్వామిని, కుల్లాయ స్వామిని దర్శించుకున్నారు. కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తాదులు ఎదుర్కొంటున్న సమస్యల్ని భక్తులతో మాట్లాడి ఎంపీ అంబికా లక్ష్మినారా యణ తెలుసు కున్నారు. అనంతరం అధికార యంత్రాంగంతోను సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి భక్తాదుల అసౌకర్యంగా పరిణమించిన క్యూ లైన్‌లో ఇబ్బందుల్ని తొలగించాలని ఆదేశించారు. దైవదర్శనంలో మహిళలు, చంటి పిల్లలు, వృద్ధులు అవస్థలు పడకుండా చూసుకోవాలని అధికారుల దృష్టికి ఎంపీ అంబికా లక్ష్మినారాయణ తీసుకెళ్లారు. దర్శనం అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. రాబోవు రెండు, మూడు రోజుల్లో భక్తుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్నందువలన పోలీసులు జాగ్రత్తలు, శాంతి భద్రతలపై ప్రత్యేకంగా నిఘా, భక్తులకు క్యూలైన్‌లో ఎటువంటి అసౌకర్యం లేకుండా చూసుకోవాలని, భక్తులకు తగినభద్రత కల్పించి చక్కటి దర్శనాన్ని కల్పించాలని డిఎస్పికి, పోలీస్ అధికారులకు, సిబ్బందికి తెలియజేశారు. ఈవోతో మాట్లాడుతూ..క్యూ లైన్‌లలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బాధ్యత తీసుకోవాలని, సమస్య లు లేకుండా చూడాలని ఈవో గారికి తెలియ జేశారు. అలానే ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపుని సందర్శించి, దేవుడు దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ కేశవ నాయుడు, డిఎస్‌పి శ్రీ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ, తహశీల్దారు, ఈవో శోభా రాణి, ఇతర అధికారులు, సిబ్బంది, టీడీపీ సీనియర్ నాయకులు గంగనపల్లి రామ్ మోహన్ చౌదరి, గూగూడు సర్పంచ్ రమణమ్మ, వెంకట నరస నాయుడు, సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మిద్దెల నరసింహులు, రైల్వే బోర్డు మెంబెర్ శివ ప్రసాద్, ఓబులేసు, మాజీ సర్పంచ్ రామాంజినేయులు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అల్లూరి జీవితం ఆదర్శనీయం - ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

## - వేడుకల్లో పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యే, కలెక్టర్, జాయింట్ కలెక్టర్



అల్లూరి సీతారామరాజు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపి, ఎమ్మెల్యే, కలెక్టర్



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యే, కలెక్టర్, తదితరులు

అనంతపురం కలెక్టరేట్, జులై 4 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టర్‌లోని రెవెన్యూ భవన్‌లో శుక్రవారం జిల్లా గిరిజన సంక్షేమ మరియు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు అన్నది ఒక పేరు కాదని అది ఒక సమూహా శక్తి, స్వాతంత్ర సంగ్రామ భేరి అని పేర్కొన్నారు. తెల్లవారి బానిస సంకెళ్లకు వ్యతిరేకంగా మొదట పోరాటం చేసిన వీరుడు సీతారామరాజు అన్నారు. మన్యం ప్రాంతంలో గిరిజనులను సమీకరించి బ్రిటిష్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారన్నారు. ఆ మన్యం వీరుని స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టిలకు పెద్దపీట వేస్తోందన్నారు. ఎంపి నిధుల్లో 25 లక్షల రూపాయలు కచ్చితంగా ఖర్చు పెట్టేలా ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. విద్యార్థులకు అదనంగా గురుకుల పాఠశాలలో సీట్లు పెంచాలని విజ్ఞప్తి చేశారని, ఈ విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సీట్లు పెంచేలా చూస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు. అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవితం మనందరికీ ఒక గర్వకారణమే కాక ఒక మార్గదర్శక శిఖరంగా నిలుస్తోందన్నారు. అల్లూరి చూపిన ధైర్యం త్యాగం దేశభక్తి మనమందరం స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం వుందన్నారు. తన పార్లమెంట్ పరిధిలో వున్న గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన మేరకు చర్యలు తీసుకొని గిరిజన అభ్యున్నతికి కృషి చేస్తామని ఎంపి తెలిపారు. అల్లూరి సీతారామరాజు జీవితం స్వాతంత్ర చరిత్రలో అజరామరంగా నిలిచిపోతుందని ఎంపి తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ నేటి యువత అల్లూరి దేశభక్తిని ఆదర్శంగా తీసుకోవాలని, వారి ఆశయాలకు అనుగుణంగా స్ఫూర్తిదాయకంగా దేశానికి సేవలందించాలని పిలుపునిచ్చారు. స్వరాజ్య సంగ్రామం చరిత్రలో జాతికి అల్లూరి సీతారామరాజు చేసిన సేవలు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖింపబడతాయన్నారు. జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశభక్తి కలిగిన మహనీయుడని మానవతావాదిగా నాయకత్వ లక్షణాలతో విలక్షణమైన వ్యక్తిత్వాన్ని కలిగి నిత్యం ధ్యానం పూజలతో జీవన శైలిని కొనసాగిస్తూ గొప్ప స్వాతంత్ర సమరయోధుడిగా అవతరించారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండే మహనీయుల త్యాగా లను గుర్తుంచుకోవాలని, స్వాతంత్ర సమరం కోసం పోరాడిన గొప్ప పోరాట యోధుడైన అల్లూరి జీవితాన్ని తెలుసుకొని స్ఫూర్తిదాయకులు కావా లని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా అనంతపురం గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన స్నేహలత విద్యార్థిని అల్లూరి సీతారామరాజు వేషధారణ పాత్ర ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మలోల, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయులు, పర్యాట కశాఖ అధికారి జయకుమార్, గిరిజన పాఠశాలల విద్యార్థులు, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, నాయకులు సాకే లక్ష్మీనరసింహ, సుధాకర్‌యాదవ్, దలవాయి వెంకట నారాయణ, వన్నూరప్ప, నెట్టెం బాలకృష్ణ, దాదా ఖలందర్, ఇస్మాయిల్, బండి కాశీవిశ్వనాథ్, ఈడిగ నాగభూషణం, వేలూరు మారుతినాయుడు, డాక్టర్ హరి, మనోహర్, రామకృష్ణ, పలువురు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ సంఘాల ప్రతినిధులు, విజిలెన్స్ కమిటీ సభ్యులు, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం..అభివృద్ధి - అదే ప్రభుత్వ ధ్యేయం

## - రైతులు అపోహలు లేకుండా స్వచ్ఛందంగా భూములు ఇవ్వాలి - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



ప్రజలతో ఎమ్మెల్యే అభిప్రాయాలు తెలుసుకుంటున్న దృశ్యం



ఎమ్మెల్యే జయరాం మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, జూలై 4 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమం మరోవైపు అభివృద్ధి సమాన దృష్టితో పరిపాలన సాగుతోందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన మండలంలోని బేతాపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్ర మంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో ప్రభుత్వం ద్వారా అందు తున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. తమకు అన్ని విధాలుగా ప్రభుత్వం నుండి పథకాలు అందుతున్నాయని ప్రజలు ఎమ్మెల్యేకు వివరించారు. భవిష్యత్తులో ప్రజల సంక్షేమంపై ప్రభుత్వం ఎన్నో కార్యక్ర మాలు చేపడుతోందని ఎమ్మెల్యే వారికి వివరించారు. అనంతరం గ్రామ రైతులతో ఆయన ముఖాముఖి నిర్వహిం చారు. విద్యామంత్రి నారా లోకేష్ చొరవ కారణంగా గ్రామానికి రెవెన్యూ అనే సంస్థ ద్వారా 28 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టును సాధించ డం జరిగిం దన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే గ్రామ యువతీ యువకులకు ఉపాధి కల్పన జరుగుతుందని వారి భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఎలాంటి అపో హాలు లేకుండా రైతులు స్వచ్ఛందంగా భూములను ప్రాజెక్టుకు ఇవ్వాలని తద్వారా అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన సూచి ంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, పార్టీ కన్వీనర్ బద్రివలి, ఆర్డీఓ శ్రీనివాసులు, తహశీ ల్దార్ పుణ్య వతి, ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్, సంబంధిత అధికారులు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# తుంగభద్ర జలాశయానికి కొనసాగుతున్న వరద..!

## -20 క్రస్టు గేట్ల ద్వారా దిగువకు 63వేల క్యూసెక్కుల నీరు - జలాశయం ప్రస్తుత నీటిమట్టం 75.612 టీఎంసీలు - నది పరివాహక గ్రామాలవారు అప్రమత్తతకై సూచనలు



విద్యుత్ దీపకాంతుల నడుమ తుంగభద్ర జలాశయం

ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త

ఎగువన భారీ వర్షాలు కురుస్తుండటంతో తుంగభద్ర జలాశయానికి భారీగా వరద వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి శుక్రవారం 58,027 క్యూసెక్కుల నీరు వస్తుండటంతో డ్యాం అధికారులు 20 క్రస్టు గేట్ల ద్వారా 63,229 క్యూసెక్కుల పైచీలకు నీటిని దిగువకు నదిలోకి విడుదల చేస్తున్నారు. జలాశయం గరిష్ఠ నీటి సామర్థ్యం 1,633 అడుగులు 105.788 టీఎంసీలు కాగా ప్రస్తుతం 1624.80 అడుగులు 75.612 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. భారీగా నీటిని దిగువకు విడుదల చేస్తున్న దృష్ట్యా నదిపరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని డ్యాం అధికారులు సూచిస్తున్నారు. జలాశయం భద్రత దృష్ట్యా నిపుణుల సూచనల మేరకు ఈ ఏడాది 80 టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ చేస్తున్న విషయం తెలిసిందే. కాగా రాత్రిళ్లు డ్యాం విద్యుత్ దీపకాంతులతో విరాజిల్లుతుండటంతో ఆ అందాలను వీక్షించడానికి కర్నాటక, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అనేక మంది పర్యాటకులు జలాశయంను సందర్శిస్తున్నారు.

# విద్యుత్ పొదుపు.. దేశ ప్రగతికి మలుపు

## - ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



విద్యుత్ శాఖ ఎ స్ఈతో కలిసి సోలార్‌ప్లాంట్‌ను ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే

కదిరి, జులై 4 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం వల్ల ప్రతి ఇంటిపై సోలార్ రూఫ్‌టాప్ నిర్మించుకుంటూ విద్యుత్ ఆదా అవడమే కాక విద్యుత్ బిల్లులు కూడా తగ్గించుకోవచ్చని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని దత్త ఫంక్షన్ హాల్‌లో సత్యసాయి జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈ సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, విద్యుత్‌శాఖ ఎస్ఈ సంపత్‌కుమా ర్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటి సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకుంటే మిగులు విద్యుత్ ప్రభుత్వం కొనడం వల్ల ఆ కుటుంబానికి ఆర్థిక వెసులు బాటు లభిస్తుందన్నారు. సోలార్ విద్యుత్ వల్ల 70 శాతం విద్యుత్ ఆదా అవుతుందని, రైతులు తమ పొలాల్లో విద్యుత్ మోటార్ల కోసం సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలని సూచిం చారు. 10 మందికి ఉపయోగపడే ఇలాంటి మంచి కార్యక్రమంపై విద్యుత్ అధికారులు విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించినప్పుడే మంచి ఫలితా లు వస్తాయన్నారు. మొదటగా పట్టణంలోని ఆర్‌డిఓ, మున్సి పల్, పోలీస్‌స్టే షన్ కార్యాల యాల్లో ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకం ప్రార ంభిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. అధికారులు ఈ పథకంపై నిర్లక్ష్యం చేయరాదన్నారు. పట్టణంలో కొత్తగా ఇంటి నిర్మాణం కోసం టౌన్ ప్లానింగ్‌కు దరఖాస్తు చేసుకుంటే తప్పని సరిగా ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజనంపై సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకుంటేనే ప్రణాళిక విభాగం నుంచి ప్లాన్ ఇచ్చేలా కౌన్సిల్ సమావేశంలో తీర్మాణం చేస్తామన్నారు. ప్రతి పౌరుడు సామాజిక బాధ్యత తీసుకోవాలన్నారు. సోలార్ విద్యుత్ అనేది ఆర్థిక వ్యవస్థతో ముడిపడిన అంశమని వీటిపై ప్రతి ఒక్కరు ఆలోచన చేయా లన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను పై స్థాయికి తీసుకెళ్లాలన్న వినూత్న ఆలోచన తో ప్రధాని మోదీ 500 మెగా వాట్ల సోలార్ విద్యుత్‌ను తయారు చేయాలని ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు వెళ్తున్నారన్నారు. ప్రతి నియోజకవర్గంలో 10వేల ఇళ్లపై సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసే విధంగా ఎమ్మెల్యేలకు ముఖ్య మంత్రి దిశ నిర్దేశం చేశారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెంది ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పు వచ్చి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రధానిమోదీ, ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఆలోచన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వివిఎస్ శర్మ, విద్యుత్‌శాఖ డిఈ మోసెస్, విద్యుత్‌శాఖ ఏడిలు, ఏఈలు వినియోగ దారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ పార్థ పరిటాల శ్రీరామ్...!

## ఏడాది పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కనిపిస్తోంది - సుబ్బారావు పేట గ్రామస్తులతో పలు సమస్యలపై ఎంపీ పార్థ పరిటాల శ్రీరామ్ అరా



కరపత్రాలు గ్రామస్తులకు అందజేస్తున్న ఎంపీ పార్థ పరిటాల శ్రీరామ్

ధర్మవరం రూరల్ జూలై 4 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో గ్రామాల్లో అభివృద్ధి కనిపిస్తోందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం మండలం సుబ్బరావుపేట గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని శుక్రవారం ఇంటి పార్థసారథి పరిటాల శ్రీరామ్ నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో ఎంపీ పార్థసారథితో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామంలో పలు సమస్యలపై శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని సాంకేతిక కారణాలు ఉండగా.. మరికొన్ని చోట్ల గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు తొలగింపు వలన ఇలా జరిగిందని తెలియజే శారు. వీటన్నింటినీ కచ్చితంగా పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారు. గ్రామంలో సచివాలయం వద్ద రైతులకు కంది విత్తనం పంపిణీ చేశారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఉపయోగపడే విధంగా కందులు పంపిణీ చేస్తోందన్నారు. రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఏడాది పాలనలో దాదాపు 90శాతం హామీలు నెరవేర్చామన్నారు. అయితే ఇది తొలి అడుగు మాత్రమేనని.. ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. ఇంకా నాలుగేళ్లలో చేయాల్సిన కార్యక్రమాల గురించి ఒ క ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తామన్నారు. కూటమి వచ్చాకనే గ్రామాల్లో మార్పు కనిపిస్తోందన్నారు. రోడ్లు మొదలుకొని గ్రామాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో గత ప్రభుత్వం విఫలమైందన్నారు. కానీ ప్రచారం మాత్రం ఎంతో అద్భుతం చేసినట్టు చెప్పుకున్నా రన్నారు. వైసీపీ చేసిన వినాశనం వలన అబివృద్ధి ఆగిందని.. దీనిని ముఖ్యమంత్రి పూర్తి స్థాయిలో గాడిలో పెడుతున్నారన్నారు. ప్రస్తుతం ఈ కార్యక్రమం ద్వారా తాము ప్రజలను కలుసుకునేందుకు ఒక మంచి అవకాశ మని.. కేవలం చేసిన పని గురించి చెప్పడమే కాకుండా సమస్యలు తెలుసుకుంటున్నామని శ్రీరామ్ చెప్పారు. మరోవైపు ఎంపీ పార్థసారథి మా ట్లాడుతూ ఏడాది పాలనలో రాష్ట్రంలో ఎంతో మార్పు కనిపిస్తోందన్నారు. అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టుల్లో వేగం కనిపిస్తోందన్నారు. అలాగే రాష్ట్రానికి పెట్టుబడులు రావడం, ఉద్యోగల కల్పనపై ప్రజల్లో సంతోషం కనిపి స్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్ చౌదరి,, కమ తం కాటమయ్య, లక్ష్మన్న, గొట్లూరు శ్రీనివాసులు, మేకల రామాంజ నేయులు, విజయ సారథి, ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథ్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,

మడకశిర టౌన్ జూలై 4 ప్రభాతవార్త,

ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలం లో ప్రజలకు అందించిన సుపరిపాలనపై మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం. ఎస్.రాజు , టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు, వార్డులలో ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. సుపరిపాల నకు సంబంధించిన కరపత్రాలకు ఇంటింటికీ తిరిగి ప్రజ లకు అందించి, వాటిని వివరిస్తున్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం మడకశిర పట్టణం ఒకటవ వార్డు, మూడవ వార్డు, 8వ వార్డులలో, ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం సుపరిపాలన గురించి వివరిం చారు, చంద్రబాబుగారి సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉత్తమ పరిపాలన, సుపరిపాలన అందిస్తోందని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు వార్డ్ ప్రజలకు వివరించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్ర మాలపై చర్చించారు. ప్రజల నుండి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్ర మాలపై స్పందన అడిగి తెలుసు కున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను కూడా ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలపై సంబంధిత అధికారులకు వెంటనే ఫోన్ చేసి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే పర్యటించిన వార్డులలో రోడ్లు, డ్రైనేజీ లు, మంచి నీటి సదుపా యా లు, సొంత ఇల్లు లేని వారి కి ఇల్లు నిర్మించడం ప్రభుత్వ సం క్షేమ పథకాలు, పాఠశాలలు, అంగన్వాడీలు వంటి వాటిలో అందు తున్న సదుపాయాలు, చేయాల్సిన మార్పులు చేర్పులపై కూడా ఎమ్మె ల్యే తగు చర్యలు తీసుకుంటూ కార్యక్రమాన్ని కొనసా గించారు. స్థానిక పార్టీ నాయకులను ప్రజా సమ స్యలపై ఉదారంగా వ్యవ హరించాలని, ప్రజల సమ స్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిం చేందుకు చొరవ తీసుకోవా లని ఆదేశించారు. అధికారులు సైతం ప్రజలు తమ వద్దకు ఏ సమస్యపై వచ్చినా వాటిని పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, కౌన్సిలర్లు అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఎర్ర బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసిన కార్మికులు



ఆర్టీసీ డిపో ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

అనంతపురం జులై 4 ప్రభాతవార్త

ఆర్టీసీలో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కార్మికులు ఎర్ర బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపో ఎదు టరాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రెండు రోజులు పాటు కార్మిక సమస్యలపై ధర్నా చేపడుతున్నట్టు కార్మిక నాయకులు పేర్కొన్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వద్ద ఉన్న పదోన్నతల ఫైల్ ను వెంటనే అనుమతించాలని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సిబ్బంది తో నడపాలన్నారు. జనవరి 2025 నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు గ్రాజు యూటీ, 2022 సంవత్స నుండి రిటైర్ అయిన ఉద్యోగులకు టెర్మినల్ ఎన్కాష్మెంట్ చెల్లించేల ప్రభుత్వం చర్య తీసుకోవాలన్నారు. ఎస్ ఆర్ బి ఎస్, ఎస్ బి టి, ఎస్ ఆర్ బి ఎస్ కు 18 శాతం వడ్డీతో వెంటనే చెల్లిం చాలి. డబల్ డ్యూటీ అమోంట్ పెంచాలని, టీమ్ డ్యామే జీలపై ఇస్తున్న రికవరీను వెంటనే నిలపదలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కాలం చెల్లిన బస్సుల బ్రేక్ డౌన్ కు గ్యారేజ్ సిబ్బందిని బాధ్యులను చేస్తూ అక్రమ పనిష్మెంట్లు ఇస్తున్న విధానాన్ని అరికట్టాలి. ఈ హెచ్ ఎస్ ద్వారా సరైన వైద్య సౌకర్యాలు అందనందున ఆర్టీసీ ఉద్యోగులకు విలీనంకు ముందున్న పాత పద్ధతిలోనే వైద్య సౌకర్యాలు అందించాలి. అదేవిధంగా సర్క్యులర్ నెం బర్ పీడీ 01/2019 అమలు చేయుటకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి అమలు జరిగేలా చూడాలి. సిసి ఎస్ కార్యా లయం ఉద్యోగులకు అందుబా టులో ఉండేలా ఆర్టీసీ హౌస్ లోనే కొనసాగించాలని, ఏడి/ పిడి/ ఎస్ పి డి క్లరికల్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ వి బి.రెడ్డి, పిఎఫ్ ఖాన్, కోశాధి కారి రామకృష్ణ, జోనల్ కమిటీ మెంబర్ కొండ య్య, జిల్లా చీఫ్ అడ్వైజర్స్ మల్లికార్జున, రీజనల్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ఓబులరత్నం, గోపాల్, రీజినల్ ప్రచార కార్యదర్శి కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ప్రత్యామ్నాయం కోసం క్లాత్ బ్యాగ్స్ తప్పనిసరి

## - స్వయం సహాయ సంఘాల సభ్యులకు కమిషనర్ వినతి



మెప్మా సిబ్బంది సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ బాలస్వామి



హాజరైన స్వయం సహాయక సంఘాల సభ్యులు

అనంతపురం జులై 4 ప్రభాతవార్త

నగరములో ప్లాస్టిక్ ను పరద్రోలడానికి క్లాత్ బ్యాగ్స్ ఒక్కటే ప్రత్యా మ్నాయమని నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి స్వయం సహాయక సభ్యులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక నగరపాలక సంస్థలోని నూతన సమావేశపు హాల్లో ఆయన మెప్పు ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిర్మూలన కోసం ప్రత్యేక సమావేశం మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్లాస్టిక్ ను పూర్తిగా నియంత్రిం చడానికి స్వయం సహాయక సభ్యులు టైల రింగ్ లో అనుభవం ఉన్నవారు క్లాత్ బ్యాగ్స్ ను విరివిగా తయారుచేసి మార్కెట్లకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మెప్మా అధికారులు టైలరింగ్ లో అనుభవం ఉన్న వారిని ఎంపిక చేసి త్వరితగతిన క్లాత్ బ్యా గులు తయారు చేసే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆయన తోపాటు డిప్యూటీ కమిషనర్ డాక్టర్ పావని, మెప్మా పీడీ, అధికారులు పాల్గొన్నారు

# మార్గదర్శిగా నిలిచిన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి కుమార్తె దగ్గుపాటి అశ్రిత

## - దగ్గుపాటి ఫౌండేషన్ తరుపున 25 కుటుంబాలను దత్తత తీసుకున్న అశ్రిత - సిఎం చంద్రబాబు అధ్యక్షతన స్వర్ణాంధ్ర -పీ4 ఫౌండేషన్ తొలి సమావేశం - పీ4 చైర్మన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో సమావేశం - 5651 కుటుంబాలను దత్తత తీసుకునేలా ప్రణాళిక - విద్యాసంస్థలు, వ్యాపార వర్గాల వారు ముందుకు రావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపు



కుమార్తెతో ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం కలెక్టరేట్, జూలై 4 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పి4 కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేందుకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుమార్తె దగ్గుపాటి ఆశ్రిత ముందుకొచ్చారు. సిఎం చంద్రబాబు అధ్యక్షతన స్వర్ణాంధ్ర-పీ4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. జూమ్ ద్వారా అనంతపురం నగర పాలక సంస్థ కార్యాలయం నుండి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పి4 చైర్మన్ దగ్గుపాటి ప్రసాద్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. నగరపాలక సంస్థ కమీషనర్ బాలస్వామి, తహశీల్దార్ హరికుమార్, ఎంపిడిఓ దివాకర్, డిప్యూటి కమీషనర్ పావనితో పాటు పీ4బృందం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన సందేశాన్ని విన్నారు. తొలి జనరల్ బాడీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పీ4 లోగో ఖరారు చేశారు. పంద్రాగస్టు నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చంద్రబాబు తెలిపారు. ఈ సమావేశంలోనే తాము 25 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు దగ్గుపాటి ఫౌండేషన్ ప్రకటించింది. 25 కుటుంబాలను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు తాము కృషి చేస్తామని దగ్గుపాటి ఆశ్రిత తెలిపారు. నగర కమీషనర్ బాలస్వామితో పాటు పీ4 బృందం అభినందించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ పీ4 కార్యక్రమం అన్నది దేశంలో ఎక్కడా లేదని పేద కుటుంబాలను ఉన్నత స్థానాలకు చేర్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంపై ఎవరు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ఆయన సూచించారు. పీ4ని సమర్థవం తంగా అమలు చేసేందుకు ప్రత్యేకంగా కమిటీలు వేసుకున్నట్లు చెప్పారు. ముఖ్యంగా అనంతపురం నగరంలో 5651 కుటుంబాలను గుర్తించామని ఆ కుటుంబాలు అత్యంత నిరుపేద స్థితిలో ఉన్నాయన్నారు. ఈ కుటుం బాలకు చేయూతనిచ్చి ముందుకు నడిపి ంచే విధంగా దాతలు ముందుకు రావా లని పిలుపునిచ్చారు. నగరంలో ఎక్కువగా విద్యాసంస్థలు, ఆస్పత్రులు, పరిశ్రమలు, హోటళ్లు ఎక్కువగా ఉన్నాయని ఇలాంటి వారు పీ4 కార్యక్రమంలో భాగస్వామ్యమై మార్గదర్శిగా నిలవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. పీ4 అంటే కేవలం ఒక కుటుంబానికి ఆర్థిక సాయం చేయడమే కాదని ఆ కుటుంబాలకి అన్ని విధాలుగా అండగా వుండి వారు ఉన్నతంగా రాణించే విధంగా సహకారం అందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అని ఎమ్మెల్యే దగ్గుబాటి స్పష్టం చేశారు.

# ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెను విరమింప చేసిన కమిషనర్ బాలస్వామి



సమ్మెను విరమింప చేస్తున్న కమిషనర్ బాల స్వామి

అనంతపురం జూలై 4 ప్రభాతవార్త

గత 15 రోజులుగా ఇంజనీరింగ్ కార్మికులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోర్టు ధర్నా చేస్తున్న కార్మికుల సమ్మెను నగరపాలక సంస్థ కమిషనర్ బాల స్వామి సమ్మెను ఎదవంపజేశారు. సిడిఎంఏ ఆదేశాల మేరకు శుక్రవారం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఓ అధ్యయన కమిటీని ఏర్పాటు చేశారని ఆయన వివరిం చారు. ఈ హామీ మేరకు ఇంజనీరింగ్ కార్మికులు తాత్కాలికి సమ్మెను విరమించారు. కార్మిక సంఘం నాయకులు ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేశారు